రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
ప్రజా TV PRAJA TELEVISION The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి
8309979541
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

Bhavani Publication Trust
https://prajatheerpudaily.com
APTEL/2001/5268

# ప్రజాతీర్పు

The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

సంపుటి : 24 | సంచిక : 350 | హైదరాబాద్ | మంగళవారం 3 డిసెంబర్ 2024 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

## సమస్యల పరిష్కారానికి కేంద్రానికి వారం గడువిచ్చిన రైతులు



3

## రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత పర్యటన ఖరారు..



3

## తమిళనాడు, పుదుచ్చేరిపై ఫెంగల్ తుఫాన్ ప్రభావం.. వరదల్లో చిక్కుకున్న బస్సులు, కార్లు



## బీఆర్ఎస్, బీజేపీల

# దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి

### ప్రజలపై వారికి ప్రేమ లేదు

### సర్పంచ్ పదవుల కోసమే వారి తాపత్రయం : సీఎం రేవంత్‌రెడ్డి



**రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని నడిపిస్తుంటే బీఆర్ఎస్, బీజేపీలు దుష్ప్రచారం చేస్తున్నాయని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి విమర్శించారు. ప్రజల కోసం పని చేస్తున్న కాంగ్రెస్ సర్కారుపై పదేండ్లు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్, పదకొండేళ్లుగా కేంద్రంలో పాలన చేస్తున్న బీజేపీల తప్పుడు ప్రచారాన్ని ప్రజలే తిప్పికొట్టాలని సూచించారు. ఆ రెండు పార్టీలకు ప్రజలపై ప్రేమ లేదనీ, కేవలం రాబోయే సర్పంచ్ ఎన్నికల కోసమే ప్రజలను రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.**

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

రాష్ట్ర వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించిన ఆరోగ్య ఉత్సవాల్లో ఆయన 213 నూతన అంబులెన్సులను జెండా ఊపి ప్రారంభించారు. 16 ప్రభుత్వ నర్సింగ్ కాలేజీలు, 28 ప్రభుత్వ అనుబంధ హెల్త్‌కేర్ కాలేజీలు, 32 ట్రాన్స్ జెండర్స్ క్లినిక్స్‌ను వర్చువల్ పద్ధతిలో ప్రారంభించారు. అనంతరం 442 మంది సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, 24 మంది ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ల నియామకపత్రాలను వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహాతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతికి ముందు దూడూ బసవన్నలు వచ్చినట్టుగా ఓట్ల కోసం ప్రజల వద్దకు బీఆర్ఎస్, బీజేపీ నాయకులు బయల్దేరారని ఎద్దేవా చేశారు. పదేండ్లు పాలించిన బీఆర్ఎస్ హాస్టల్ విద్యార్థులకు డైట్ ఛార్జీలు పెంచకుండా ఇప్పుడు రెసిడెన్షియల్ బాట అంటున్నారని తప్పుపట్టారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని అధికారంలోకి వచ్చి నల్లచట్టాలు తెచ్చి 750 మందిని పొట్టనపెట్టుకున్న బీజేపీ నాయకులూ ప్రజా ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వం విద్య, వైద్యానికి ప్రాధాన్యతనిస్తున్నదని తెలిపారు. ఒక్క వైద్యారోగ్యశాఖలోనే ఏడాదిలో 14 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టడం దేశ చరిత్రలో మొదటిసారని చెప్పారు. ఎనిమిది మెడికల్ కాలేజీలకు మంజూరునిచ్చి సిబ్బంది నియామకాన్ని గత ప్రభుత్వం విస్మరిస్తే, చిత్తశుద్ధి, నిబద్ధత గలిగిన వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా అవగాహనతో తీసుకున్న నిర్ణయాలతో అనుమతులొచ్చాయని తెలిపారు. గతంలో నోటిఫికేషన్లు ఇవ్వలేదనీ, ఇచ్చి పరీక్షలు నిర్వహించినా ప్రశ్నాపత్రాలను జిరాక్స్ సెంటర్లకు అమ్మకున్నారనీ, పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను రాజకీయ పునరావాస

- మిగతా 2వ పేజీలో

## రేవంత్ రెడ్డి అపరిచితుడు.. ఇలాంటి నాయకులను నమ్మి మోసపోవద్దు



(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

సీఎం రేవంత్ రెడ్డి అపరిచితుడు అని, ఇలాంటి నాయకులను నమ్మి మోసపోవద్దని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు రాష్ట్ర ప్రజలకు సూచించారు. చైతన్యవంతులైన ప్రజలు ఇకనైనా ఇటువంటి రెండు నాల్కల ధోరణి గల నాయకులను నమ్మి మోసపోవద్దని, మోసపోతే ఎంతో గోస పడుతరని చెప్పాలనేది నా ఆరాటం

- మిగతా 2వ పేజీలో

## సీఎం చంద్రబాబుతో పవన్ కల్యాణ్ భేటీ..



2లో

## జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ మీడియా కన్వీనర్‌గా కొత్త ప్రకాశ్



(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

కరీంనగర్ జిల్లా లీగల్ సెల్ మీడియా కన్వీనర్ గా కొత్త ప్రకాశ్ ను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఆదివారము ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తానని, తన నియామకానికి సహకరించిన రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ కల్లే పెల్లి లక్ష్మయ్య, కాంగ్రెస్ భాద్యులు భూక్య రజనీష్, ఆర్ దేవేందర్ రెడ్డి, శ్రీరాముల కిషన్ , ఆర్ ప్రభాకర్, పంజల కుమార స్వామి లకు ఈ సంధర్బంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రకాశ్ నియామకంలో పట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఫివి రాజ్ కుమార్, సీనియర్ న్యాయవాదులు జనార్దన్ గౌడ్, డివి రమణ, శ్రీనివాస్ గౌడ్, విలాస్ రావ్, పర్శురాములు, అభినందలు తెలిపారు.

## పార్లమెంటులో ప్రతిష్టంభనకు తెర!

(ప్రజాతీర్పు ప్రతినిధి, న్యూఢిల్లీ )

పార్లమెంటులో పలు అంశాలపై చర్చ జరపాలన్న అంశంపై కేంద్రం, విపక్షాల మధ్య నెలకొన్న ప్రతిష్టంభనకు తెర పడింది. ఉభయ సభల్లో రాజ్యాంగంపై చర్చకు కేంద్రం అంగీకారం తెలపడంతో ఎట్టకేలకు మంగళవారం నుంచి సభ సజావుగా సాగేందుకు ఇరు పక్షాల మధ్య సయోధ్య ఏర్పడింది. నవంబరు 25న శీతాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి అదానీ, సంభాల్ హింసాకాండ, మణిపూర్ అశాంతి వంటి విషయాలపై విపక్షాల తీవ్ర ఆందోళనల ఫలితంగా లోక్‌సభ, రాజ్యసభలు నిరంతరం వాయిదా పడుతూ వస్తున్నాయి. అయితే.. పార్లమెంటులో ఈ ప్రతిష్టంభనను

- మిగతా 2వ పేజీలో



## విభజన సమస్యలపై తెలుగు రాష్ట్రాల సీఎస్‌ల భేటీ



### మూడు అంశాలపై అంగీకారం

### డ్రగ్స్ నియంత్రణకు సంయుక్త కమిటీ

### కరెంటు బకాయిలపై మరోసారి కూర్చుందాం సీఎస్‌ల నిర్ణయం

(ప్రజాతీర్పు ప్రతినిధి, అమరావతి )

రాష్ట్ర పునర్ విభజన అంశాల పరిష్కారంలో భాగంగా ఏపీ, తెలంగాణ సీఎస్‌ల నేతృత్వంలోని అధికారుల బృందం సోమవారం మంగళగిరి ఏపీఐఐసీ కార్యాలయంలో భేటీ అయ్యింది. రెండు రాష్ట్రాల పెండింగ్ సమస్యలు గురించి సుమారు రెండు గంటల పాటు సమావేశంలో చర్చించారు. ఈ ఏడాది జులై 5న ఏపీ సీఎం చంద్రబాబునాయుడు, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిలు హైదరాబాద్‌లోని ప్రజావేదికలో భేటీ అయిన సంగతి తెలిసిందే. ఈ భేటీకి కొనసాగింపుగా ఇరు రాష్ట్రాలకు చెందిన ఉన్నతాధికారులు మంగళగిరిలో నేడు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇరువురు సీఎస్‌లు మూడు అంశాలపై అంగీకారానికి వచ్చినట్టు తెలిసింది. విద్యుత్తు బకాయిలు అంశం ఎటూ తేలలేదని సమాచారం. రూ.861 కోట్ల మేర లేబర్ సెస్‌ను ఎపి, తెలంగాణ మధ్య పంపకానికి అంగీకారం కుదిరింది. పన్నులు పంపకాలపై

- మిగతా 2వ పేజీలో



# సీఎం చంద్రబాబుతో పవన్ కళ్యాణ్ భేటీ..

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ భేటీ అయ్యారు. సోమవారం మధ్యాహ్నం ఉండవల్లిలోని సీఎం చంద్రబాబు నివాసంలో ఈ సమావేశం జరిగింది. ఈ భేటీలో వీరిద్దరి మధ్య పలు కీలక అంశాలు చర్చకు వచ్చినట్టు తెలుస్తోంది. ముఖ్యంగా రాజ్యసభ సభ్యుల ఎంపిక, బీజేపీ ప్రతిపాదనపై చర్చ జరిగినట్టు తెలుస్తోంది. ఇటీవల ఢిల్లీ పర్యటన వివరాలను చంద్రబాబు దృష్టికి పవన్ తీసుకొచ్చినట్లు సమాచారం.. అంతే కాకుండా తాజా రాజకీయ పరిణామాలు సైతం ప్రస్తావనకు వచ్చాయి. కాకినాడలో రేషన్ బియ్యం మాఫియా పైనా సీఎం, డిప్యూటీ సీఎం చర్చించారు. ఇక సోషల్ మీడియాలో పోస్టులపై తీసుకుంటున్న చర్యలపైనా ఇరువురు నేతలు చర్చించినట్టు తెలుస్తోంది.. వైసీపీ రాజ్యసభ సభ్యుల రాజీనామాతో ఖాళీ అయిన మూడు స్థానాల్లో.. ఎన్నికలు జరగనున్నాయి.. రేపటి నుంచి నామినేషన్లను స్వీకరించనున్న తరుణంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ భేటీ కావడం ఆసక్తి రేపింది.. ఈ భేటీలో రాజ్యసభకు వెళ్లే వారి పేర్లు తెరపైకి వచ్చినట్లు తెలుస్తోంది.. టీడీపీకి ప్రస్తుతం రాజ్యసభలో ప్రాతినిధ్యం లేదు. దీంతో ఈ ఉప ఎన్నిక ద్వారా పెద్దల సభలోకి మళ్లీ ఎంట్రీ అవ్వాలని భావిస్తోంది.. అయితే.. రాజ్యసభ రేసులో టీడీపీ నుంచి మాజీ రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్ రావు, ఇక గుంటూరు ఎంపీ సీటును త్యాగం చేసిన మాజీ ఎంపీ గల్లా జయదేవ్, కంభంపాటి రామ్మోహన్ ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది.. జనసేన కూడా ఓ స్థానాన్ని అడుగుతున్నట్లు సమాచారం.. పొత్తు ధర్మంలో భాగంగా.. అనకాపల్లి లోక్ సభ సీటుని త్యాగం చేసిన మెగాబ్రదర్ నాగబాబు కూడా రేసులో ఉన్నారని సమాచారం.. దీంతో ఆయనకు రాజ్యసభ అవకాశం ఇవ్వాలన్న వాదన వినిపిస్తోంది. ఇక బీజేపీ కూడా మిత్రధర్మంగా తమకు ఒక సీటును ఆశిస్తున్నట్టు తెలుస్తోంది. ఆపార్టీ నుంచి మాజీ సీఎం కిరణ్ కుమార్‌రెడ్డి రేసులో ఉన్నట్లు సమాచారం.. ముఖ్యంగా రాజ్యసభ ఎన్నికలపై ఇద్దరి మధ్య చర్చ జరిగినట్లు టాక్ వినిపిస్తోంది..

**డిసెంబర్ 3 నుంచి నామినేషన్ల స్వీకరణ..**

రాజ్యసభకు డిసెంబర్ 3 నుంచి 10 వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు గడువు డిసెంబర్ 13. డిసెంబర్ 20న పోలింగ్ నిర్వహించి అదే రోజు ఫలితాలను ప్రకటించనుంది ఎన్నికల సంఘం.. కాగా.. ఒక్క రాజ్యసభ అభ్యర్థి విజయం సాధించాలంటే కనీసం 25 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం.. ప్రస్తుతం వైసీపీ బలం 11 మాత్రమే. అందువల్ల ఆ పార్టీ రాజ్యసభ బరిలో నిలిచే అవకాశం లేదు. దీంతో మొత్తం రాజ్యసభ స్థానాలు కూటమి పార్టీలకే దక్కనున్నాయి..

# రేవంత్ రెడ్డి అపరిచితుడు.. ఇలాంటి నాయకులను నమ్మి మోసపోవద్దు

(మొదటి పేజీ తరువాయి)

అని హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రాజకీయ నాయకులు ప్రజలకు ఆదర్శంగా ఉండాలి. రాజకీయ నాయకులను ప్రజలు నిశితంగా పరిశీలిస్తుంటారు. రాజకీయ నాయకులు ఒళ్లు దగ్గర పెట్టుకుని బాధ్యతగా మాట్లాడాలి.. మెలగాలి. ప్రజలు పిచ్చోళ్లు మనం ఏదైనా మాట్లాడొచ్చు.. నరం లేని నాలుక ఏదైనా మాట్లాడొచ్చు అని ఆయన మాట్లాడుతున్నాడు. మోసం చేయడం మాకు అలవాటు, మోసపోవడం ప్రజలకు అలవాటు అని నిస్సంకోచంగా చెప్పిండు రేవంత్ రెడ్డి. ఇక్కడ డుబల్ స్టాండర్డ్ లేదు.. ఆయన మనసులో ఉన్నది చెప్పినట్టు ఉండు. నా ప్రయత్నం అంతా రేవంత్ నిజ స్వరూపం ప్రజలకు చూపించాలన్నదదే తపన అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ ఏడాది కాలంలో తెలంగాణ ప్రజలు ఏం కోల్పోయారని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు.. రైతుబంధు, బతుకమ్మ చీరలు, పెన్షన్లు చాలా కోల్పోయారు. తెలంగాణ ప్రజలకు ఈ ఏడాది కాలంలో అనుభవంలోకి వచ్చింది మోసం, దగా. రెండు నాల్కల ధోరణి ప్రదర్శిస్తున్న రేవంత్‌ను చూస్తే పిల్లలు చెడిపోతారని చానెల్స్ మారుస్తున్నారు. రేవంత్ రెడ్డి భాష, తీరుకు భయపడుతున్నారు తల్లిదండ్రులు. మా పిల్లల మీద ప్రభావం పడే అవకాశం ఉందని బాధపడుతున్నారు. రేవంత్ రెడ్డిని నమ్మితే అన్నవస్త్రానికి పోతే ఉన్న వస్త్రం పోయినట్టు అయింది పరిస్థితి. ఈ ఏడాది పాలనలో ఎడతెగని వంచనకు ఇవన్నీ నిలువెత్తు నిదర్శనాలు. ఇది ఆత్మ వంచన చేసుకోవడమే. ప్రజలకు మాటిస్తే నిలబెట్టుకునే ప్రయత్నం చేయాలి. రెచ్చగొట్టి అధికారంలోకి వచ్చావు. కానీ ఇప్పుడు మాట మారుస్తున్న విషయాన్ని ప్రజలు గమనించాలి అని హరీశ్‌రావు సూచించారు.

# విభజన సమస్యలపై తెలుగు రాష్ట్రాల సీఎస్‌ల భేటీ

ఇరు రాష్ట్రాల శాఖాధికారుల సమావేశమై ఓ నిర్ణయానికి రావాలని నిర్ణయించారు. 9,10 షెడ్యూల్ సంస్థల ఆస్తులు, అప్పులు పంపకాల అంశమూ తేలలేదు. ఉద్యోగుల మార్పిడిపైనా సీఎస్‌ల కమిటీ సమావేశంలో సుదీర్ఘచర్చ జరిగింది. ఎక్సైజ్ శాఖకు తెలంగాణ చెల్లించిన రూ.81కోట్ల బకాయిల అంశం పరిష్కారమైంది. అదనంగా ఇచ్చిన రూ.81కోట్లు తిరిగి చెల్లించినట్టు ఏపీ తెలిపింది. డ్రగ్స్ నివారణపై సంయుక్త కమిటీ వేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ఇందుకోసం పోలీస్, ఎక్సైజ్ శాఖలతో సంయుక్త కమిటీ వేయాలని నిర్ణయానికి వచ్చారు. మరో రెండు అంశాలపై సీఎస్‌ల కమిటీలో ఏకాభిప్రాయం కుదిరినట్టు సమాచారం, విభజన అంశాలపై చర్చించేందుకు మరోసారి భేటీ కావాలని సిఎస్‌లు నిర్ణయించారు. ఈ కీలక భేటీలో ఏపీ నుంచి సీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్‌తోపాటు ఆర్థిక శాఖ కార్యదర్శి, హెూమ్‌శాఖ కార్యదర్శి, ఎక్సైజ్‌శాఖ ముఖ్య కార్యదర్శి, జెన్‌కో సీఎండీ, వాణిజ్యపన్నులశాఖ చీఫ్ కమిషనరు హాజరయ్యారు. తెలంగాణ నుంచి సిఎస్ శాంతకుమారితో పాటు ఆర్థిక, హెూమ్‌శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు హాజరయ్యారు.

# బీఆర్ఎస్, బీజేపీల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి

(మొదటి పేజీ తరువాయి)



కేంద్రంగా మార్చారని విమర్శించారు. చిరుద్యోగులతో నింపి ఆఫీసర్ల నియామకం చేపట్టేంత తెలివితక్కువ నిర్ణయాలు తీసుకున్నారని ఎద్దేవా చేశారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి దేశ చరిత్రలోనే ఏడాది కాలంలో 55 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టిన చరిత్ర తమ ప్రభుత్వానిదని తెలిపారు. మండలానికి 30 పడకల ఆస్పత్రి, నియోజకవర్గానికి వంద పడకల ఆస్పత్రి అంటూ హామీలే తప్ప బీఆర్ఎస్ నెరవేర్చలేదని గుర్తుచేశారు. సమాజమే కుటుంబంగా పని చేస్తున్న తమపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు. ప్రజా ప్రభుత్వంగా ప్రజల కోసం పని చేస్తూనే ఉంటామనీ, ప్రచారాన్ని ప్రజలే తిప్పికొడతారన్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా దామోదర రాజనర్సింహ సమర్థవంతంగా పని చేస్తున్నారన్నారు. సంక్రాంతికి రైతుభరోసా ఇచ్చి తీరుతామని ప్రకటించారు. ట్రాన్స్‌జెండర్లు కూడా సమాజంలో భాగమేననీ, వారికి మెరుగైన వైద్యసేవలందించేందుకు 32 క్లినిక్స్‌ను ప్రారంభించినట్టు చెప్పారు. తన వెంట, ఆర్థికశాఖ వెంటబడి వైద్యారోగ్యశాఖను పనులు చేయించుకుంటూ మెరుగ్గా నిర్వహిస్తున్నారని అభినందించారు. వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల పెంచి ఆ గ్యారంటీని అమలు చేసినట్టు తెలిపారు. 2013లో, తిరిగి 2024లో రెండు సార్లు ఆరోగ్యశ్రీ ప్యాకేజీ రేట్లను కాంగ్రెస్ ప్రభుత్వమే పెంచిందని తెలిపారు. ఇందు కోసం రూ.487.29 కోట్లను కేటాయించినట్టు వెల్లడించారు. 7,774 పోస్టుల భర్తీ, 6,470 పోస్టులకు నోటిఫికేషన్ల విడుదల, ఎనిమిది నెలల్లో ఎనిమిది ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, 16 నర్సింగ్ కాలేజీలు, 28 పారామెడికల్ కాలేజీలు ప్రారంభించి నట్టు తెలిపారు. రూ.2 వేల కోట్లతో ఉస్మానియా ఆస్పత్రి నూతన భవనాల నిర్మాణానికి నిర్ణయం, ఉస్మానియా, గాంధీ, కాకతీయ మెడికల్ కాలేజీ విద్యార్థుల కోసం కొత్త హాస్టల్ భవనాల నిర్మాణం కోసం రూ.204.85 కోట్లను కేటాయించడం, డయాలసిస్ పేషెంట్లకు అవసరమైన సర్జరీలు చేయ డానికి, సుమారు రూ.33 కోట్లతో 7 వాస్క్యులర్ సెంటర్ల మంజూరు, కొత్తగా 18 డయాలసిస్ సెంటర్లను మంజూరు చేసినట్టు తెలిపారు.

కొత్త అంబులెన్సులతో కలుపుకుని రాష్ట్రంలో వాటి సంఖ్య 1,003కు పెరిగిందనీ, అంబులెన్స్ రెస్పాన్స్ టైమ్ 18 నిమిషాల నుంచి 13 నిమిషాలకు తగ్గుతుందని చెప్పారు. రాబోయే కాలంలో దీన్ని 10 నిమిషాలకు తగ్గించే లక్ష్యంతో ఉన్నట్టు వివరించారు. రాష్ట్ర, జాతీయ రహదారులపై ప్రతి 30 కిలో మీటర్లకు ఒకటి చొప్పున 74 ట్రామా కేర్ సెంటర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్టటు చెప్పారు. పేట్లబుర్జు దవాఖానలో 4.15 కోట్లతో ఐవీఎఫ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్నట్టు చెప్పారు. ట్రాన్స్ జెండర్లకు మెరుగైన వైద్యం అందించేందుకు మైత్రి క్లినిక్స్‌ను పని చేస్తాయని చెప్పారు. ప్రయివేటు ఆస్పత్రులు నిబంధనల ప్రకారం లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క మాట్లాడుతూ వైద్యారోగ్యశాఖకు ప్రజా ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తున్నదని తెలిపారు. ఆర్థికశాఖ నుంచి ప్రతి నెలా సమయానికి నిధులు విడుదల య్యేలా చర్యలు తీసుకున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, వైద్యారోగ్యశాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టీనా జెడ్ చొంగ్తూ తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఇంట విద్యుత్ వెలుగులు సత్ఫలితాలిస్తున్న ప్రజా ప్రభుత్వ సంకల్పం : సీఎం రేవంత్‌రెడ్డి

పేదల ఇంట విద్యుత్ వెలుగులు పంచాలన్న ప్రజా ప్రభుత్వ సంకల్పం సత్ఫలితాలి స్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎక్స్ వేదికగా వెల్లడించారు. "పేదల ఇంట విద్యుత్ వెలుగులు పంచాలన్న ప్రజా ప్రభుత్వ సంకల్పం సత్ఫలితాలిస్తోంది. సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ ఇందిరమ్మ పాలన. ఒక్క హైదరాబాద్ నగరంలోనే10.52 లక్షల కుటుంబాలు 'గృహజ్యోతి" పథకం కింద ప్రయోజనం పొందుతున్నాయి. ఇది అందరూ హర్షించాల్సిన విషయం" అని సీఎం పేర్కొన్నారు.

# పార్లమెంటులో ప్రతిష్టంభనకు తెర!



(మొదటి పేజీ తరువాయి)

తొలగించేందుకు అధికార బీజేపీ, ప్రతిపక్ష పార్టీలు సోమవారం ఒక ఒప్పందానికి వచ్చినట్లు పార్లమెంటు వర్గాలు తెలిపాయి. ఈమేరకు పార్టీల ఫ్లోర్ లీడర్లతో స్పీకర్ ఓం బిర్లా సమావేశం నిర్వహించారు. ఆ సమావేశం అనంతరం కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు మీడియాతో మాట్లాడుతూ... రాజ్యాంగంపై డిసెంబరు 13, 14 తేదీల్లో లోక్‌సభలో, డిసెంబరు16, 17 తేదీల్లో ఎగువసభలో చర్చ జరపాలని నిర్ణయించినట్లు తెలిపారు. రాజ్యాంగ సభ రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా పార్లమెంటు ఉభయ సభల్లో చర్చలు జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయన్నారు. కాగా, పార్లమెంటు శీతాకాల సమావేశాలు ఐదోరోజైన సోమవారం సైతం అంతంతమాత్రంగానే జరిగాయి. అదానీ ముడుపుల వ్యవహారంపై ప్రధాని మౌనం వీడాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ అంశంపై జేపీసీ వేయాలని ఉభయ సభల్లో విపక్ష ఎంపీలు పట్టుబట్టారు. దీంతో, రెండు సభలను వాయిదా వేశారు.

# మరుగుదొడ్లు శుభ్రం చేయండి



సిక్కు మత కోడ్‌ను ఉల్లంఘించినందుకు గాను శిరోమణి అకాలీ దళ్(ఎస్ఏడీ) మాజీ చీఫ్ సుఖ్‌బీర్‌సింగ్ బాదల్ మరుగుదొడ్డి శుభ్రం చేయాలని ఐదుగురు సిక్కు మతాధికారులతో కూడిన అకాల్ తఖ్త్ జతేదార్ సోమవారం ఆదేశాలు జారీచేసింది. సుఖ్‌బీర్‌సింగ్ సిక్కుమత నిబంధనలను (తంఖైయా) ఉల్లంఘించినట్టు తేలడంతో ఈ మేరకు శిక్ష విధించింది. బాదల్, ఆయన సహచరులు గంటపాటు బాత్రూం శుభ్రం చేయాలని, అలాగే గురుద్వారలోని వంటశాలలో గంటపాటు పాత్రలు శుభ్రం చేయాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో సుఖ్‌బీర్‌సింగ్ బాదల్ సహా కోర్ కమిటీ సభ్యులు, 2015 నాటి ప్రభుత్వంలో క్యాబినెట్ సభ్యులుగా ఉన్నవారు డిసెంబర్ 3న మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటి గంట వరకు బాత్రూంలను శుభ్రం చేస్తారు. ఆ తర్వాత స్నానాలు చేసి వంటశాలలో భోజనం వడ్డిస్తారు. అనంతరం శ్రీ సుఖ్‌మణిని పఠిస్తారు. పంజాబ్‌లో ఎస్ఏడీ అధికారంలో ఉన్న సమయంలో సుఖ్‌బీర్‌సింగ్ మతపరమైన తప్పిదాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి.

# తొలగని మహా పీటముడి

## మహాయుతి కూటమి సమావేశం మళ్లీ రద్దు

## ఏక్‌నాథ్ షిండే కినుకతో ప్రభుత్వ ఏర్పాటు ఆలస్యం!

## రేపు కొత్త ముఖ్యమంత్రిని ప్రకటించే అవకాశం

## పరిశీలకులుగా నిర్మలా సీతారామన్, రూపానీ



మహారాష్ట్ర కాబోయే సీఎం ఎవరన్న సస్పెన్స్ ఇంకా కొనసాగుతున్నది. దీనికి డిసెంబర్ 4న ముగింపు పలుకుతున్నట్టు బీజేపీ వర్గాలు సోమవారం ప్రకటించాయి. బుధవారం విధాన్ భవన్‌లో బీజేపీ శాసనసభ పక్షం 'కొత్త' నాయకుడ్ని ఎన్నుకుంటుందని ఆ పార్టీ సీనియర్ నాయకుడు ఒకరు తెలిపారు. ఈ సమావేశానికి పార్టీ అధిష్టానం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల, గుజరాత్ మాజీ సీఎం రూపానీలను పరిశీలకులుగా పంపింది. సమావేశం అనంతరం పార్టీ శాసనసభ నాయకుడి పేరును పరిశీలకులు అధికారికంగా ప్రకటించనున్నారు. కాగా, సీఎం పదవికి ఫడ్నవీస్ పేరును బీజేపీ ఖరారు చేసిందని, అధికారిక ప్రకటన మాత్రమే మిగిలి ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇదిలా ఉండగా, మంత్రివర్గ కూర్పుపై చర్చించేందుకు సోమవారం ఎన్‌సీపీ చీఫ్ అజిత్ పవార్ ఢిల్లీ వెళ్లారు. ఫడ్నవీస్ కూడా ఢిల్లీకి వెళ్తున్నారని తెలిసింది. ఆపద్ధర్మ సీఎం ఏక్‌నాథ్ షిండే లేకుండా అమిత్ షా ఈ సమావేశం నిర్వహించటం గమనార్హం. వాస్తవానికి సోమవారం మహాయుతి కూటమి సమావేశమై, కొత్త ముఖ్యమంత్రిని ఎన్నుకోవాల్సి ఉన్నప్పటికీ, ఆరోగ్య కారణాలతో షిండే అందుబాటులో లేకపోవడంతో రద్దయింది.

**కొత్త సర్కార్‌పై షిండే కినుకు!**

గురువారం సాయంత్ర 5 గంటలకు ముంబైలోని ఆజాద్ మైదాన్‌లో జరిగే కొత్త సర్కార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ సహా బీజేపీ నాయకులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకాబోతున్నారు. మరోవైపు మహాయుతి కూటమిలో ఆపద్ధర్మ సీఎం ఏక్‌నాథ్ షిండే వ్యక్తం చేస్తున్న మాటలు సంచలనం రేపుతున్నాయి. రెండోసారి సీఎంగా కొనసాగించటం లేదంటూ ఆయన కినుకు వహించారు. దీంతో ఆయన తీరుపై బీజేపీ అధిష్టానం కొంత కలవరపాటుకు గురవుతున్నది. ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో, 'నేను సామాన్యుల కోసం పని చేస్తున్నా. నేను ప్రజల ముఖ్యమంత్రిని. అందుకే నన్ను ముఖ్యమంత్రిని చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు'

# రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత పర్యటన ఖరారు..



రష్యా అధ్యక్షుడు వ్లాదిమర్ పుతిన్ వచ్చే ఏడాది జనవరిలో భారత్‌లో పర్యటించనున్నారు. అయితే, ఇప్పటి వరకు తేదీ ఖరారు కాలేదు. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు.. పుతిన్ భారత పర్యటనకు వస్తున్నారు. ఈ మేరకు రష్యా రాయబార కార్యాలయం ఈ విషయాన్ని వెల్లడించింది. క్రెమ్లిన్ అధికార ప్రతినిధి యూరీ ఉషాకోవ్ మీడియాతో మాట్లాడుతూ.. ఏడాదికోసారి సమావేశంలో కావాలని నేతలు ఒప్పందం చేసుకున్నారన్నారు. ప్రధాని మోదీ నుంచి ఆహ్వానం అందిందన్నారు. వచ్చే ఏడాది ప్రారంభంలో పర్యటన తేదీ ఖరారయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం మొదలయ్యాక పుతిన్ భారత్‌లో పర్యటించనుండడం ఇదే తొలిసారి కానున్నది. ఈ పర్యటన పుతిన్‌కు ఎంతో కీలకం కానున్నది. ముఖ్యంగా ఇరుదేశాలు యుద్ధం ఆపాలని భారత్ విజ్ఞప్తి చేసిన విషయం తెలిసిందే. వాస్తవానికి రష్యా, భారత్ మధ్య ఓ ఒప్పందం జరిగింది. దాని ప్రకారం అగ్రనేతలు సంవత్సరంలో ఒకసారి ఒకరి దేశంలో మరొకరు సంప్రదించాల్సి ఉంది. ఈ మేరకు పుతిన్ భారత పర్యటనకు రానున్నారు. అయితే, ఆయన రిపబ్లిక్ డే వేడుకలకు హాజరయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. భారత్ రిపబ్లిక్ డే వేడుకలకు వివిధ దేశాలకు చెందిన ప్రధానులు, అధ్యక్షులను ఆహ్వానించే విషయం తెలిసిందే. ఈ ఏడాది ప్రధాని మోదీ రష్యాలో పర్యటించిన విషయం తెలిసిందే. జులైలో రష్యాలో పర్యటించి.. శిఖరాగ్ర సమావేశానికి హాజరయ్యారు. తర్వాత బ్రిక్స్ సదస్సుకు మోదీ హాజరయ్యారు. ఇదిలా ఉండగా.. వచ్చే ఏడాది అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సైతం భారత్‌లో పర్యటించనున్నారు. క్వాడ్ సదస్సులో పాల్గొనేందుకు ఆయన భారత్‌కు రానున్నారు.

## ఈ నెల 4న మహారాష్ట్ర బీజేఎల్పీ సమావేశం.. సీఎం ఎంపిక



మహారాష్ట్ర కొత్త సీఎం ఎవరనేది మరో రెండు రోజుల్లో తేలిపోనుంది. ఈ నెల 4న మహారాష్ట్ర బీజేపీ శాసనసభాపక్షం సమావేశమై తమ నాయకుడిని ఎన్నుకోనుంది. బీజేపీ శాసనస భాపక్ష నాయకుడే సీఎంగా మహాయుతి కూటమి సర్కారును నడపనున్నారు. మహాయుతి కూటమిలో ఎలాంటి విభేదాలు లేవని, సీఎం ఎంపిక నిర్ణయం బీజేపీదేనని, వారి నిర్ణయానికి తాను కట్టుబడి ఉంటానని ఇప్పటికే మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే ప్రకటించడంతో.. బీజేపీ నాయకుడే సీఎం కాబోతున్నారనే విషయం స్పష్టమైంది. ఈ నేపథ్యంలో ఈ నెల 4న బీజేఎల్పీ సమావేశం కాబోతున్నది. ఈ సమావే శానికి కేంద్ర పరిశీలకులుగా గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను బీజేపీ హైకమాండ్ నియమించింది. వారి సమక్షంలో వచ్చే గురువారం బీజేపీ శాసనసభాపక్ష నేతను ఎన్నుకోనున్నారు. ఆ మరుసటి రోజే అంటే డిసెంబర్ 5న మహారాష్ట్ర కొత్త ముఖ్యమంత్రి ప్రమాణస్వీకార కార్యక్రమం జరగనుంది. దక్షిణ ముంబైలోని అజాద్ మైదాన్‌లో కొత్త సీఎం ప్రమాణస్వీకార కార్యక్రమం ఉంటుందని బీజేపీ వర్గాలు వెల్లడించాయి. ఈ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయా ధ్యక్షుడు జేపీ నడ్డా తదితర బీజేపీ అగ్ర నాయకు లంతా హాజరుకానున్నట్టు సమాచారం.

## సుఖ్‌బీర్ సింగ్ బాదల్‌కు క్లీనింగ్ డ్యూటీ.. మత దుష్ప్రవర్తనపై శిక్ష విధించిన అకల్ తఖ్త్

పంజాబ్ మాజీ ఉప ముఖ్యమంత్రి సుఖ్‌బీర్ సింగ్ బాదల్‌కు సిక్కుల అత్యున్నత మత కోర్టు అకల్ తఖ్త్ శిక్ష విధించింది. మత దుష్ప్రవర్తనకు పాల్పడిన ఆయన అమృత్‌సర్‌లోని గోల్డెన్ టెంపుల్‌తో సహా పలు గురుద్వారాల వంటగదిలోని పాత్రలు, టాయిలెట్లను క్లీన్ చేయాలని ఆదేశించింది. డిసెంబర్ 3న మంగళవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఈ విధులు నిర్వర్తించాలని పేర్కొంది. ఆ తర్వాత స్నానమాచరించి లంగర్ వడ్డించాలని సూచించింది. అకల్ తఖ్త్ జతేదార్ గియానీ రఘ్‌బీర్ సింగ్ సోమవారం అమృత్‌సర్‌లో పంజ్ పియారే (ఐదుగురు ప్రధాన సిక్కు పూజారులు) సమక్షంలో ఈ తీర్పును చదివి వినిపించారు. వీల్‌చైర్‌లో హాజరైన సుఖ్‌బీర్ సింగ్ బాదల్ ఈ తీర్పును అంగీకరించారు. కాగా, 2015లో గురు గ్రంథ్ సాహిబ్ పట్ల దుష్ప్రవర్తనకు పాల్పడిన డేరా సచ్చా సౌదా చీఫ్ గుర్మీత్ రామ్ రహీమ్‌కు అనుకూలంగా నాటి డిప్యూటీ సీఎం సుఖ్‌బీర్ బాదల్, ఆయన కేబినెట్ మంత్రులు, పార్టీ నేతలు వ్యవహరించడంపై సిక్కుల సర్వోన్నత మత కోర్టు అకాల్ తఖ్త్ ఆగ్రహం వ్యక్తం చేసింది. బాదల్‌తో సహా వారంతా మతపరమైన దుష్ప్రవర్తనకు పాల్పడినట్లు ఈ ఏడాది ఆగస్ట్‌లో నిర్ధారించింది. దీంతో బాదల్ తన తప్పులను



అంగీకరించారు. ఆ కమిటీకి బేషరతుగా క్షమాపణలు చెప్పారు. వీలైనంత త్వరగా శిక్షను ప్రకటించాలని సిక్కుల సుప్రీంకోర్టుగా పిలిచే అకల్ తఖ్త్‌ను ఆయన కోరారు. ఈ నేపథ్యంలో అమృత్‌సర్‌లోని గోల్డెన్ టెంపుల్‌తో సహా పలు గురుద్వారాలలో వంటగది, బాత్‌రూమ్‌లలో శుభ్రపరిచే విధులు చేయాలని ఆ కమిటీ ఆదేశించింది. మరోవైపు గుర్మీత్ రామ్ రహీమ్‌ను క్షమించిన బాదల్ తండ్రి, పంజాబ్ మాజీ సీఎం అయిన దివంగత ప్రకాష్ సింగ్ బాదల్, సమాజానికి చేసిన సేవలకు గాను 2011లో ఆయనకు ఇచ్చిన ఫఖర్-ఎ-కౌమ్ (సిక్కు సమాజానికి గర్వకారణం) అన్న బిరుదును కూడా అకల్ తఖ్త్ తొలగించింది.

## ఫుట్‌బాల్ మ్యాచ్‌లో వివాదం.. అభిమానుల మధ్య ఫైట్.. 100 మందికిపైగా మృతి!

ఆఫ్రికా దేశం గినియాలో విషాదం చోటుచేసుకున్నది. ఓ ఫుట్‌బాల్ మ్యాచ్ సందర్భంగా అభిమానుల మధ్య జరిగిన గొడవ తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఇరు వర్గాలు పరస్పరం దాడి చేసుకోవడంతో 100 మందికిపైగా మరణించారు. గినియా మిలిటరీ జుంటా నేత మమాడి దౌంబోయ గౌరవార్థం జెరెకొరె నగరంలో ఫుట్‌బాల్? టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం జరిగిన మ్యాచ్ మధ్యలో రిఫరీ తీసుకున్న ఓ నిర్ణయంతో వివాదం తలెత్తింది. దాన్ని వ్యతిరేకించేందుకు ఓ జట్టు అభిమానులు మైదానంలోకి దూసుకెళ్లారు. దీంతో అవతలి టీమ్ అభిమానులు వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య పెద్ద ఘర్షణ చెలరేగింది. వీధుల్లోకి వచ్చి పరస్పరం దాడులు చేసుకున్నారు. దీంతో వంద మందికిపైగా మరణించగా, చాలామంది తీవ్రంగా



గాయపడ్డారు. దీంతో వీధులంతా రక్తసిక్తంగా మారాయి. ఎక్కడ చూసినా మృతదేహాలు చెల్లాచెదురుగా పడిఉన్నాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని వైద్యులు వెల్లడించారు. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# సమస్యల పరిష్కారానికి కేంద్రానికి వారం గడువిచ్చిన రైతులు

తమ డిమాండ్ల పరిష్కారానికి నోయిడా రైతులు మరోసారి ఉద్యమబాట పట్టారు. పార్లమెంటు సమావేశాల వేళ 'ఢిల్లీ చలో' కార్యక్రమాన్ని తలపెట్టారు. ప్రభుత్వం సేకరించిన తమ భూములకు పరిహారం పెంచాలని, కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ భారతీయ కిసాన్ పరిషత్(బీకేపీ), కిసాన్ మజ్దూర్ మోర్చా(కేఎంఎం), సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్‌కేఎం) వంటి రైతు సంఘాలు ఈ కార్యక్రమానికి పిలుపునిచ్చాయి. ఉత్తరప్రదేశ్‌లోని 20 జిల్లాల నుంచి తరలివచ్చిన రైతులతో సోమవారం ఉదయం నోయిడాలోని మహామయ ఫ్లైఓవర్ నుంచి ర్యాలీ ప్రారంభమైంది. ట్రాక్టర్లలో, పాదయాత్రగా పెద్ద సంఖ్యలో అన్నదాతలు ర్యాలీకి బయలుదేరారు. ఢిల్లీలోకి ప్రవేశించకుండా



నోయిడాలోని దళిత్ ప్రేరణ స్థల్(అంబేద్కర్ పార్కు) వద్ద పోలీసులు, ఆర్ఏఎఫ్ బలగాలు.. రైతులను అడ్డుకున్నాయి. బ్యారీకెడ్లు దాటేందుకు రైతులు ప్రయత్నిం చడంతో స్వల్ప ఉద్రిక్తతలు తలెత్తాయి. రైతులతో చర్చలు జరిపిన అధికారులు.. సమస్యల పరిష్కారానికి వారం పాటు సమయం కోరారు. వారంలో సమస్యలు పరిష్కరించకపోతే మళ్లీ 'ఢిల్లీ చలో' నిర్వహిస్తామని, అప్పటివరకు దళిత్ ప్రేరణ స్థల్‌లోనే ఉంటామని ఎస్‌కేఎం ప్రకటించింది. రైతుల ర్యాలీ, పోలీసులు భద్రతా చర్యల కారణంగా యమునా ఎక్స్‌ప్రెస్‌వేపై గంటల తరబడి కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించిపోయింది.



## బంగ్లాదేశ్ ఎంబసీలోకి దూసుకెళ్లిన నిరసనకారులు.. భద్రతా ఉల్లంఘనను ఖండించిన భారత్

బంగ్లాదేశ్‌లో హిందూ సన్యాసి చిన్మయ్ కృష్ణదాస్ అరెస్ట్, అక్కడి హిందువులపై జరుగుతున్న దాడులపై దేశంలో నిరసనలు తీవ్రమవుతున్నాయి. త్రిపుర రాజధాని అగర్తలాలోని బంగ్లాదేశ్ అసిస్టెంట్ హైకమిషన్ వద్ద సోమవారం నిరసన ప్రదర్శన చేపట్టారు. ఆ దేశంలో హిందువులపై వరుస దాడులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సుమారు 50 మంది నిరసనకారులు బంగ్లాదేశ్ ఎంబసీ ప్రాంగణంలోకి దూసుకెళ్లారు. కాగా, విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ సంఘటనను ఖండించింది. అగర్తలాలోని బంగ్లాదేశ్ అసిస్టెంట్ హైకమిషన్ ప్రాంగణంలో భద్రతను ఉల్లంఘించడం చాలా విచారకరమని తెలిపింది. దౌత్య, కాన్సులర్ ఆస్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ లక్ష్యంగా చేసుకోకూడదని పేర్కొంది. ఈ సంఘటన నేపథ్యంలో ఢిల్లీలోని బంగ్లాదేశ్ హైకమిషన్, దేశవ్యాప్తంగా ఉన్న ఇతర డిప్యూటీ, అసిస్టెంట్ హైకమిషన్ల వద్ద భద్రతను పెంచేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించింది. మరోవైపు బంగ్లాదేశ్‌లో హిందువుల లక్ష్యంగా జరుగుతున్న దాడులపై భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. ఆ దేశంలోని మైనారిటీలపై పెరుగుతున్న హింసాత్మక సంఘటనలను కేవలం మీడియా అతిశయోక్తిగా కొట్టి పారేయలేమని విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది.



## సైన్స్ ఫెస్ట్‌లో చంద్రుడి భారీ ప్రతిరూపం.. ఇస్రో చీఫ్ ప్రశంస

సైన్స్ ఫెస్ట్‌లో చంద్రుడి భారీ ప్రతిరూపాన్ని ఏర్పాటు చేశారు. మూన్ పైకి నాసా పంపిన శాటిలైట్ ద్వారా తీసిన చిత్రాల ఆధారంగా దీనిని రూపొందించారు. ఈ భారీ చంద్రుడి ఆకృతిని ఇస్రో చైర్మన్ సోమనాథ్ ప్రశంసించారు. అస్సాం రాజధాని గౌహతిలోని ఐఐటీలో ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చంద్రుని భారీ ప్రతిరూపం ఎంతో ఆకట్టుకున్నది. కాగా, ఏడు మీటర్ల వ్యాసం కలిగిన మూన్ నమూనాను బ్రిటిష్ కళాకారుడు ల్యూక్ జెర్రామ్ రూపొందించారు. చంద్రునిపైకి నాసా పంపిన లూనార్ రికనైసెన్స్ ఆర్బిటర్ (ఎల్ఆర్వో) ద్వారా తీసిన చిత్రాలను ఉపయోగించి దీనిని తయారు చేశారు. గాలితో నింపిన బెలూన్‌పై భారీ చంద్రుడి ఆకారాన్ని ముద్రించారు. చంద్రుడిపై కొండలు, లోయలు వంటివి కూడా ఎంతో స్పష్టంగా కనిపించేలా తీర్చిదిద్దారు. 'ది మ్యూజియం ఆఫ్ మూన్' పేరుతో ఐఐటీ గౌహతి క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన చంద్రుడి భారీ ప్రతిరూపం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మరోవైపు ఇస్రో చైర్మన్ డాక్టర్ ఎస్ సోమనాథ్ ఈ మూన్ ఎగ్జిబిట్‌ను ప్రశంసించారు. ఇలాంటి మోడల్‌ను రూపొందించడానికి కళాకారుల సహకారాన్ని ఇస్రో తీసుకుంటుందని తెలిపారు. చంద్రుడి ఉపరితలానికి చెందిన అరుదైన ఉత్తమ చిత్రాలు భారత్ వద్ద ఉన్నాయని చెప్పారు. మూన్ మోడల్ రూపొందించేందుకు ఎవరైనా కోరితే ఆ ఫొటోలు ఇస్తామని అన్నారు. చంద్రుడిపై ల్యాండింగ్ కోసం ప్రపంచంలోని అంతరిక్ష సంస్థలు ఈ చిత్రాలను వినియోగిస్తున్నాయని వెల్లడించారు.



## తమిళనాడు, పుదుచ్చేరిపై ఫెంగల్ తుఫాన్ ప్రభావం.. వరదల్లో చిక్కుకున్న బస్సులు, కార్లు

తమిళనాడు, పుదుచ్చేరి సమీపంలో ఆదివారం తీరాన్ని తాకిన ఫెంగల్ తుఫాన్ వాటిపై తీవ్ర ప్రభావం చూపింది. భారీ వర్షాలు, వరదలకు అనేక ప్రాంతాలు నీట మునిగాయి. తమిళనాడులోని కృష్ణగిరి జిల్లా దారుణంగా దెబ్బతిన్నది. ఉత్తంగిరిలో ఆదివారం రాత్రి అత్యధిక వర్షపాతం నమోదైంది. 14 గంటలకు పైగా భారీ వర్షాలు కురిశాయి. ఈ నేపథ్యంలో ఉత్తంగిరి బస్టాండ్‌లోని పలు బస్సులు, కార్లు వరద ప్రవాహానికి కొట్టుకెళ్లాయి. రోడ్డు దిగువన వరదల్లో అవి చిక్కుకున్నాయి. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. కాగా, తమిళనాడు వ్యాప్తంగా ఏడు వేల మందికిపైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు సీఎం ఎంకే స్టాలిన్ తెలిపారు. 147 శిబిరాల్లో వారికి ఆశ్రయం కల్పించినట్లు చెప్పారు. మరోవైపు తమిళనాడు, పుదుచ్చేరిలోని వరద ప్రాంతాల్లో చిక్కుకున్న జనాన్ని తరలించేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. పుదుచ్చేరి, కృష్ణా నగర్‌లోని కొన్ని ప్రాంతాలలో నీటి మట్టం దాదాపు ఐదు అడుగులకు పెరిగింది. దీంతో సుమారు 500 ఇళ్లల్లోని నివాసితులు వరదల్లో చిక్కుకున్నారు. వీరిలో 100 మందికి పైగా వ్యక్తులను ఆర్మీ రక్షించిందని అధికారులు తెలిపారు.

## కొండచరియలు విరిగిపడి ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు మృతి

తమిళనాడులోని తిరువణ్ణామలైలో విషాదకర ఘటన చోటు చేసుకున్నది. కొండచరియలు విరిగిపడి ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు ప్రాణాలు కోల్పోయాయి. ఫెంగల్ తుఫాను ప్రభావంతో తమిళనాడులోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వర్షాల కారణంగా ఇప్పటి వరకు 21 మంది ప్రాణాలు కోల్పోయారు. కృష్ణగిరిలో బస్సులు వరదకు కొట్టుకుపోయాయి. విజుపురం, కడలూరులో వర్షాలు కొనసాగుతున్నాయి.





## జాతీయస్థాయి కుంగ్ ఫూ కరాటే పోటీలలో వేములవాడ విద్యార్థుల ప్రతిభ....!

### అంకరి రామ్ చందర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీలో విజయం.

**రాజన్న సిరిసిల్ల/ వేములవాడ, డిసెంబర్ - 03 (ప్రజాతీర్పు, ప్రతినిధి, టి. ఎన్. స్వామి):**

ఆదివారం రోజున స్థానిక హనుమకొండ జిల్లాలో జక్రియ ఫంక్షన్ హాల్ లో బి. ఎస్. ఆర్ మార్షల్ ఆర్ట్స్ వారి ఆధ్వర్యంలో కుంగ్ ఫూ %డ% కరాటే జాతీయ స్థాయి పోటీలను నిర్వహించారు వీరిలో మాస్టర్ గగ్గురి దివ్య స్కైలాబ్ ఆధ్వర్యంలో 18 మంది విద్యార్థులు పాల్గొనగ 13 మంది బహుమతులను కైవసం చేసుకున్నారు వీరిలో సీనియర్ విభాగం లో గగ్గురి హంసిని, ప్రథమ స్థానం, జూనియర్ విభాగంలో మాన్విత ప్రథమ స్థానం, వెపన్ నాంచాక్స్ విభాగంలో రోషిని ప్రథమ స్థానం, రిష్మిక, శ్రీపర్ణిక గోల్డ్ మెడల్స్ ని సాధించారు అలాగే జూనియర్స్ విభాగల్లో అక్షర, భవ్య శ్రీ, ద్వితీయా స్థానంలో,చరణ్య, శ్రీ వైష్ణవి, నక్షత్ర టీం కాటస్ విభాగంలో ప్రథమ స్థానం మరియు, ఆరాధ్య, శ్రీకృతిక, శ్రీ విధిష టీం కాటస్ లో ద్వితీయా స్థానం సిల్వర్ మెడల్స్ ని సాధించారు వీరిని అంకరి రాంచందర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆఫికేటెడ్ బై స్పార్క్ కుంగపు అకాడమీ మాస్టర్స్ అభినందానాలు తెలిపారు.



## న్యాయవాదిపై అక్రమ కేసు నమోదుపై విధుల బహిష్కరణ...!

### బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం.

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, డిసెంబర్ - 02 (ప్రజాతీర్పు, ప్రతినిధి, టి. ఎన్. స్వామి):**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న నక్క దివాకర్ పై రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్ పెల్లి పోలీస్ స్టేషన్లో అక్రమ కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ సోమవారం వేములవాడ కోర్టు విధులను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో న్యాయవాదులపై అక్రమ కేసుల నమోదు పరిపాటిగా మారిపోయిందని, కేసు నమోదు చేసే క్రమంలో విచారణ చేయాల్సిన పోలీసు అధికారులు విచారణ చేయకుండా ప్రాక్టీస్ న్యాయవాదిపై అక్రమ కేసు నమోదు చేయడం దారుణమని, వెంటనే అక్రమ కేసును తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్, న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, తిరుమల్ గౌడ్ తదితరులున్నారు.

## సతీమణి జన్మదినం సందర్భంగా నిరుపేద యువకునికి చేయూత

**ఎండపల్లి, డిసెంబర్ 02( ప్రజా తీర్పు ప్రతినిధి)**



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం అంబారిపేట గ్రామానికి చెందిన చెరుక సత్తయ్య అనే యువకుడు గత కొంతకాలంగా షుగర్ వ్యాధితో బాధపడుతూ, పూర్తిగా అనారోగ్యానికి గురై, అచేతన స్థితిలో ఇంటిపట్టునే ఉంటున్నాడు. ఈ విషయాన్ని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య పేద కుటుంబాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సముద్రాల రమేష్ గుప్తా అదే గ్రామానికి చెందిన సూదుల అంజయ్య ( జగిత్యాల) కు విషయం తెలుపగా, సోమవారం సూదుల అంజయ్య సతీమణి ఉమారాణి జన్మదినం సందర్భంగా నిరుపేద యువకునికి సుమారుగా మూడు వేల రూపాయల నిత్యాసర సరుకులు పంపించగా, సముద్రాల రమేష్ గుప్తా చెరుకు సత్తయ్య కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మోతే ప్రసాద్, అల్లే తిరుపతి యాదవ్, బండారి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆశీర్వాదంతో గెలిచి ప్రజలను మోసం చేస్తావా

### రేవంత్ రెడ్డి పై మండిపడ్డ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

### కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బిజెపి ఆధ్వర్యంలో చార్జి షీట్ విడుదల

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ డిసెంబర్ 02)**



ప్రజా ఆశీర్వాదంతో ఎన్నికల్లో గెలిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు మోసం చేస్తున్నారని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. సోమవారం బైంసాలోని ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో బిజెపి కార్య కర్తలతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలన వైఫల్యాలపై ఛార్జ్ షీట్ ను విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూల గొట్టి బడుగు బలహీన వర్గాల వారికి మోసం చేశాం న్నారు. మూసి ప్రక్షాళన అంటూ, ఆర్ఆర్ టాక్స్ పేరుతో రేవంత్ రెడ్డి వసూళ్లకు పాల్పడుతున్నారన్నారు. కాలేశ్వరం పేరుతో కెసిఆర్ అవినీతి చేస్తే హైడ్రా, మూసి ప్రక్షాళన పేరుతో రేవంత్ అవినీతికి పాల్పడుతు న్నారన్నారు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెంˇవేర్చకుండా అబద్దాలతో కాలం వెళ్లదీస్తు నారన్నారు. రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రి సీటులో కూర్చునే అర్హత లేదని తక్షణమే పదవి నుండి వైదొలగాలని డిమాండ్ చేశారు. కొడంగల్ లో ఫార్మసిటీ పేరుతో గిరిజనులకు చెందిన 20 ఎకరాల భూమిని లాక్కునేందుకు ప్రయత్నిస్తు న్నారని, గుంట భూమి ఇవ్వకుండా చూస్తామని బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేపడతామన్నారు. రైతు రుణమాఫీ ఇప్పటివరకు మాఫీ చేయకుండా రైతులను మోసం చేశారని, రైతు భరోసా ఇప్పటికీ ఇవ్వలేదని, ఇందిరమ్మ ఇల్లు ఏమయ్యాయని ప్రశ్నించారు. మహారాష్ట్రలో లాడ్ కి బహన్ పేరుతో మహిళలకు 1500 రూపాయలు ఇస్తే, మహాలక్ష్మి పథకంతో నేలకు 2,500 ఇస్తానన్న సీఎం మాటలు ఏమయ్యాయి అని ప్రశ్నించారు. మహి ళల వద్దకు వెళితే కాంగ్రెస్ నేతలకు వారే గుణపాఠం చెప్తారన్నారు.

**మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి పై మండిపడ్డ పటేల్**

ముధోల్ నియోజకవర్గంలో గుండెగాంవాసులు 18 సంవత్సరాలుగా పునరావాసం లేకుండా ఉంటే మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి ఏం చేశారని ప్రశ్నించారు. 10 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉండి స్వార్థ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీలో చేరిన విఠల్ రెడ్డి మాయ మాటలతో ప్రజలకు మోసం చేస్తున్నా రన్నారు. బాసర ఆలయ అభివృద్ధికి 42 కోట్ల నిధులు తెచ్చామని మంత్రి సీతక్కముందు ఫోటోలకు ఫోజులు ఇచ్చి మాజీ ఎమ్మెల్యే చేతులు దులుపుకున్నారన్నారు. నెల రోజులు గడుస్తున్నా నిధుల జాడ లేదన్నారు. 2027లో పుష్కరాలు వస్తున్నాయని బాసర ఆలయాన్ని పునర్ని ర్మాణం చేపట్టి అభివృద్ధి చేయాల్సిందిగా సూచించారు. తాను శాసనసభలో నియోజకవర్గానికి చెందిన అనేక సమస్యలను ప్రస్తావించడం జరిగిందని, బాసర ట్రిబుల్ ఐటీ, గుండెగాం పునరావాసం, 28 ప్యాకేజీ పనుల విషయమై మాట్లాడమన్నారు. 28 ప్యాకేజీ పనులు పూర్తయితే నియోజకవర్గంలో 70 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు.

**ముధోల్ నియోజకవర్గానికి రానున్నవి మంచి రోజులు**

బిజెపి ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివక్ష చూపుతు, అభివృద్ధిని అడ్డుకుంటున్నారని,ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఫిర్యాదు చేయడం జరిగిందని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. బిజెపి ఎమ్మెల్యేలు ఎంపీలు అంతా కలిసి 30 నిమిషాల పాటు ప్రధాన మంత్రికి సమస్యలు వివరించడం జరిగిందన్నారు. వచ్చే బడ్జెట్ తర్వాత కేంద్ర ప్రభుత్వం బిజెపి ఎమ్మెల్యేలు ఉన్నచోట పెద్ద మొత్తంలో నిధులు వెచ్చిస్తుందన్నారు. ఇక్కడ బిజెపి ఎమ్మెల్యే ల నియోజకవర్గల్లో చూపుతూ, ప్రధానికి, మంత్రులను కలుస్తూ నిధుల కోసం దండాలు పెడుతున్నార న్నారు.

**ప్రభుత్వం వైఫల్యాలపై ఈనెల 5న భారీ బహిరంగ సభ**

రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై బిజెపి ఆధ్వర్యంలో నియోజకవర్గం అంతట నిరసనలు తెలిపి 5న ఎస్. ఎస్. జిన్నింగ్ ఫ్యాక్టరీలో బహిరంగ సభను నిర్వహించనున్నట్లు, సభకు బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద మొత్తంలో తరలిరావాలన్నారు. కార్య క్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ రాజేష్ బాబు, జిల్లా సహ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పైడిపల్లి గంగాధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యు లు గోపాల్ సర్దా, నారాయణరెడ్డి, తదితరులు ఉన్నారు.

# ఎయిడ్స్ వ్యాధిపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి..

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ డిసెంబర్ 02)**




డిసెంబర్ 1న ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ప్రపంచ ఏయిడ్స్ దినోత్సవం సందర్భంగా ప్రజల్లో హెచ్ఐవి, ఏయిడ్స్పై అవగాహన పెంపొందించేందుకు జిల్లాలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.డిసెంబర్ 01, ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం నుండి జిల్లా పరిషత్ కార్యాలయం వరకు నిర్వహించిన ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎయిడ్స్ వ్యాధిపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్థుల సహాయర్థమై జిల్లాలో నాలుగు ఎయిడ్స్ నిర్ధారణ, కౌన్సిలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం ఎయిడ్స్ వ్యాధిగ్రస్థుల కోసం ఉచిత మందులతో పాటు ఆసరా పెన్షన్ అందించి ఆర్థికంగా ఆదుకుంటుందని తెలిపారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన కల్పించాలన్నారు. వ్యాధి అధికంగా ప్రబలే అవకాశం ఉన్న ప్రత్యేక వర్గాలను గుర్తించి ఎప్పటికప్పుడు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని, బాధితులకు సత్వర చికిత్స అందించాలని తెలిపారు. ప్రజలందరూ ఆరోగ్యంగా జీవించేందుకు అవసరమైన మెడికల్ సదుపాయాలు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందు బాటులో ఉన్నాయని తెలిపారు. హెచ్ఐవీ వైరస్ వ్యాప్తిని నిరోధించేందుకు ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటిం చాలన్నారు. అందరూ ఈ అవగాహన కార్యక్రమాల్లో పాల్గొని సమాజాన్ని ఆరోగ్యవంతంగా మార్చడంలో సహకరించాలని కలెక్టర్ కోరారు. ర్యాలీ సందర్భంగా కళాకారులు డప్పు పాటలతో ప్రజలకు ఎయిడ్స్ వ్యాధి నియంత్రణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రత్న కళ్యాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజేందర్, తహసీల్దార్లు రాజు, సంతోష్, ఆశా కార్యకర్తలు, కళాకారులు, విద్యార్థులు, వైద్యాశాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హలో మాల చలో హైదరాబాద్ సింహ గర్జన బహిరంగ సభ సక్సెస్ వేడుకలు...

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, డిసెంబర్ 02**

హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన మాలల సింహ గర్జన కి తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల నుంచి అత్యధిక సంఖ్యలో తరలివచ్చి సింహ గర్జన మీటింగ్ ను గర్జించే విధంగా విజయవంతం చేసిన సందర్భంగా భద్రాచలం మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ లో టపాసులు కాల్చి జై భీమ్ జై మాల మాలల ఐక్యత వర్ధిల్లాలి అని రాజ్యాంగం వర్ధిల్లాలని నినాదాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాల సంఘం జేఏసీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాలలు అందరినీ చైతన్యవంతులుగా మార్చి ఇంత గొప్ప మీటింగ్ ను పెట్టిన డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ వారి వెన్నంటే ఉంటూ వారికి అన్ని రకాలుగా సహాయపడుతూ మాలల సింహ గర్జన మీటింగును విజయవంతం చేసిన మాల సంఘాల రాష్ట్ర నాయకులకు కూడా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొలమూరి బసవరాజు, చింతూరు డివిజన్ అధ్యక్షులు దేగల వంశీ భద్రాచలం పట్టణ అధ్యక్షులు దేగల శివ, దళిత నాయకులు ఏవి రావు, ఎటపాక మండల అధ్యక్షుడు పద్మారావు, పొలమురి శైలజ రాజ్, ప్రసాద్, ప్రేమ్ చంద్, మోత్కూరు సత్యం తదితరులు పాల్గొన్నారు..



# అడ్డగోలు హామీలతో మోసం చేసిన కాంగ్రెస్

### కొత్తగట్టు నుండి అలుగునూరు చౌరస్తా వరకు బిజెపి భారీ వాహన ర్యాలీ

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ డిసెంబర్ 2 )**

కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి అడ్డగోలు హామీలు, వాగ్దానాలు ఇచ్చి, 100 రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలన అమలు చేస్తామని ప్రజలను నమ్మించి మోసం చేసిందని, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మానకొండూర్ నియోజకవర్గ బిజెపి శ్రేణులు ఆందోళన బాటపట్టారు. సోమవారం శంకరపట్నం మండలం కొత్తగట్టు, తాడికల్ ,గట్టుదుద్దనపల్లి, చెంజర్ల , మానకొండూర్, ముంజంపల్లి, పోరండ్ల, మన్నెంపెల్లి, ఇందిరానగర్ రామకృష్ణకాలనీ, తిమ్మాపూర్, మహాత్మా నగర్ , ఎల్ ఎండి కాలనీ మీదుగా అలుగునూరు చౌరస్తా వరకు భారీ వాహన ర్యాలీ చేపట్టింది. ఈ సందర్భంగా బిజెపి శ్రేణులు ఆయా గ్రామాలలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వాహన ర్యాలీని కొనసాగించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు, వాగ్దానాలు, ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేసే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విడిచి పెట్టేదిలేదని బిజేపి జిల్లా ప్రధానకార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ కరివేదా మహిపాల్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వేంకట్ రెడ్డి . బీజేపీ జిల్లా అధికార ప్రతినిధులు అలువెలి సమ్మిరెడ్డి, బొంతల కల్యాణ్ చంద్ర, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు కొమురయ్య, ఏలేటి చంద్రరెడ్డి , శంకరపట్నం, మనకొండూర్ గన్నేరువరం బెజ్జంకి మండల అధ్యక్షులు ఏనుగుల అనిల్ రాపాక ప్రవీణ నగునూరి శంకర్ కోలి పాక రాజు దసరపు నరేందర్ కత్తి ప్రభాకర్ గొట్టే ముక్కల తిరుపతిరెడ్డి సొన్నాకుల శ్రీనివాస్ బోణాల మోహన్ ఎర్రోజు లక్ష్మణ్ కోటా శ్రవణ్ రెడ్డి , కనుకం సాగర్, బీజిలి సారయ్య ,ప్రదీప్, పల్లె శివారెడ్డి ,అడప రవి, చిగురు శ్రీనివాస్, రాసమల శ్రీనివాస్, బోడ తిరుపతిరెడ్డి.,దాసరి సంపత్, బొజ్జ సాయి ప్రకాష్, పుదారి రమణ తదితరులు పాల్గొన్నారు



# వ్యవసాయ భూమిలో గంజాయి మొక్కలు పెంపకం చేస్తున్న వ్యక్తులు అరెస్ట్.

## 70 లక్షలు రూపాయలు విలువచేసే గంజాయి మొక్కలని జప్తు.

## సాహసోపేతంగా గంజాయి మొక్కలను, నిందితులను వెతికి పట్టుకున్న జిల్లా ఎస్పీ డా. జి.జానకి షర్మిల.

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ డిసెంబర్ 02)**

వ్యవసాయ భూమిలో గంజాయి మొక్కలు సాగిస్తే లక్షల లాభం గడించవచ్చునని భావించి, పంటలకు బదులు తన పొలంలో గంజాయి మొక్కల పెంపకాన్ని అంతర్పంట గా భావించి సాగు చేసి చివరికి పోలీసులకు చిక్కి కటాకటాలు పాలైన సంఘటన కడెం మండలం అల్లం పల్లి పరిసర ప్రాంతాల్లో చోటు చేసుకుంది. జిల్లా ఎస్పీ డాక్టర్ జి. జానకి షర్మిల తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి . నిర్మల్ జిల్లాలోని కడెం మండలం అల్లం పల్లి పరిసర ప్రాంతాల్లో ఉన్న బాబానాయక్ తాండ మంగల్ సింగ్ తండా గ్రామా శివారులోని టకాడ ఇందల్,తన యొక్క తండ్రి వ్యవసాయ భూమిలో పత్తి, కంది (తొగరు) పంటలో అంతర పంటగా ఉన్న గంజాయి మొక్కలను సాగు చేస్తున్నాడు. జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల కు అందిన విశ్వసనీయ సమాచారం తో ఆమె స్పందించి తన నేతృత్వంలో ఒక ప్రత్యేక టీం ను ఏర్పాటు చేసుకొన్నారు. తనకు వచ్చిన పక్క సమాచారంతో ద్విచక్ర వాహనంపై సంఘటన స్థలానికి వెళ్లి కంది, పత్తి పంటలలో కంటికి కనపడకుండా అంతర్ పంటగా సాగు చేస్తున్న గంజాయి మొక్కలను చాకచక్యంగా పట్టు కున్నారు. గంజాయి పంటను పండిస్తున్న నిందితుడు టకాడ ఇందల్ ను పట్టుకొని గట్టిగా విచారించగా అతనితోపాటు ఇంకా గంజాయి పండిస్తున్న ఇతరుల పంటలను చూపించాడు. అనంతరం ఇతనితో పాటు మరో ఐదుగురు పండిస్తున్న గంజాయి పంట చేలను నిందితుడు టకాడ్ ఇందల్ సహాయంతో పరిశీలించారు. అనంతరం మిగతా ఐదుగురు నిందితులను ఎస్పీ వారి టీం పట్టుకున్నారు నిందితులు 1.టకాడ ఇందల్, 2.కసావత్ సజన్ లాల్, 3.గోతి రవీందర్ 4.కచ్ కద్ సంతోష్ 5.బమానే సురేందర్ 6.పేలియా ప్రతాప్ సింగ్ లను ఆధీనంలో తీసుకున్నారు. వారు పండించిన







మొక్కలను పీకించి ఎలెక్ట్రానిక్ తుకంతో తూకం వేయించి 70 లక్షల విలువగల గంజాయి మొక్కలు ఉన్నాయని అంచనా వేశారు. ఈ సందర్భంగా ఎస్పి గ్రామస్తులతో మాట్లాడుతూ ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు రహస్యం గంజాయి లాంటి మత్తు పదార్థాల కోసం వచ్చిన, మీ గ్రామ పరిసర ప్రాంతాల్లో పండిస్తున్న, విక్రయిస్తున్న తక్షణమే 8712659555, 8712659599 సెల్ నంబర్ కు సమాచారం అందించాలని. సమాచారం అందించిన వారి వివరాలు గొప్యంగా ఉంచబడుతాయని తెలిపారు. ప్రజలు, పోలీసులు సమిష్టిగా కల్సి నిర్మల్ జిల్లా నుండి గంజాయి మహమ్మారీని తరిమికొడుదామని జిల్లా ఎస్పీ ప్రజలకు పిలుపునిచ్చారు. జిల్లా పోలీస్ లో గంజాయి అక్రమ రవాణా నియంత్రణతో పాటు గంజాయి విక్రయదారులు, వినియోగదారులను ఉక్కుపాదంతో అణివేయాలనే లక్ష్యంతో నిర్మల్ పోలీసు అధికారుల పని చేస్తూ ఉంటారు. సులభంగా డబ్బు సంపాదించాలనే లక్ష్యంతో దేశ అభివృద్ధి కీలకమైన యువతను మత్తు పదార్థాలకు బానిసలుగా మార్చేందుకుగాను మత్తుపదార్థాల అక్రమరవాణాకు పాల్పడితే సహించేది లేదని అలాగే చట్ట వ్యతిరేక కార్యాలపాలకు పాల్పడితే పీడీ యాక్ట్ క్రింది కేసులు నమోదు చేయబడుతాయని హెచ్చరించారు. దేశ భవిష్యత్తుయిన యువతను గంజాయి మత్తుకు బానిసలుగా మారుస్తూ, వారి కుటుంబాలను సమస్యల వలయంలోకి నెట్టివేయడంతో పాటు విధ్యార్థిని విధ్యార్థులు సైతం ఈ గంజాయి ఉచ్చుకు చిక్కికొని వారి భవిష్యత్తు అంధకారం చేసుకోవడంతో పాటు, వారి తల్లిదండ్రులు వారిపై పెట్టుకున్న ఆశలు గంజాయి లాంటి మత్తు పదార్థాల ద్వారా చిద్రమవుతున్నాయి. నేటి సమాజంలో ప్రమాదకారిగా మారిన గంజాయి వంటి మత్తు పదార్థాలను కట్టిడి చేయాలనే లక్ష్యంతో నిర్మల్ పోలీసులు పని చేస్తున్నారు. 8712659555, 8712659599 ఫోన్ నంబర్ ద్వారా ప్రజలు స్వచ్ఛందంగా ముందుగా వచ్చి గంజాయిని విక్రయిస్తున్న విక్రయదారులతో పాటు నిర్మానుష్య ప్రాంతాల్లో గంజాయిని సేవించే వారి వివరాలు పోలీసులకు సమాచారం అందించడం ద్వారా గంజాయి విక్రయదారులు, వినియోగదారులను అణిచివేసే ధోరణి ప్రారంభమయినది. ఈ తనిఖీల్లో పాల్గొన్న చాక చక్యంగా వ్యవహరించిన డిఎస్పీ ప్రబాకర్, ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సైదా రావు, కడెం ఎస్ఐ కృష్ణ సాగర్, అర్.ఎస్.ఐ రవి కుమార్, జిల్లా డాగ్ స్క్వాడ్ సిబ్బంది సాయి, సి సి ఎస్ సిబ్బంది తిరుపతి, గణేష్, సతీష్ లను, హెడ్ కానిస్తాబుల్ కైలాష్, కానిస్తాబుల్ బీమ్ రావు, షారుక్, హోమ్ గార్డ్ అదికారులు శ్రీనివాస్, వెంకటేశ్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా ప్రశంసించారు....!

## మహిళలకు పిల్లలకు రక్షణ కల్పించాలని గాంధీ విగ్రహం ముందు నిరసన

### సిఐటియు జిల్లా నాయకులు సత్రపల్లి సాంబశివరావు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, డిసెంబర్ 02**

సీఐటీయూ మణుగూరు మండల కమిటీ ఆధ్వర్యంలో మహిళలకు పిల్లలకు రక్షణ కల్పించాలని, పని ప్రదేశాలలో రక్షణ డిమాండ్లతో గాంధీ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు సత్రపల్లి సాంబశివరావు మాట్లాడుతూ... మహిళలకు ఆడ పిల్లలకు రక్షణ కరువుతుందని ఎక్కడ చూసినా మహిళలపై పిల్లలపై అఘాయి త్యాలు, అత్యాచారాలు పని ప్రదేశాలలో రక్షణ లేకుండా పోతుందని ఇట్టిపరిస్థితులలో మహిళలు అవసరాల రిత్యా బయటికి రావాలన్నా ఆందోళనకు గురవుతున్నారని ప్రభుత్వ అధికారులు గానీ సాధారణ మహిళల దగ్గర నుండి స్త్రీలకు రక్షణ కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందుతున్నాయని సంఘటన జరిగిన సందర్భంలో తప్ప మిగతా సందర్భాలలో మహిళల పట్ల మహిళల శ్రద్ధ పట్ల వారి అవసరాల పట్ల ప్రభుత్వాలు స్పందిస్తే వారికి కొంత ఉపవాసనం కలుగుతుందని అటువంటి చర్యలు తీసుకోవాలన్నారు. సిఐటియు మండల నాయకురాలు శైలజ మాట్లాడుతూ... గాంధీజీ కలలుగన్న స్వరాజ్యంలో అడుగడుగునా మహిళ లకు ఆటంకాలు ఎదురవుతున్నాయని చట్టసభల్లో చట్టాలు చేసినా కూడా మహిళలకు న్యాయం జరగట్లేదని ప్రభుత్వ యంత్రాంగం రక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు అనంతరం గాంధీ విగ్రహం ముందు మహిళలకు రక్షణ కల్పించాలని, పిల్లలకు రక్షణ కల్పించాలని, మహిళలు వర్ధిల్లాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎం. అరుణ సిహెచ్. విజయ, ఎస్. పద్మ. కే. సరిత, మునెమ్మ, కాసులమ్మ, సారమ్మ, రమాదేవి, శాంతి, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.



# ఇల్లందులో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విస్తృత పర్యటన

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, డిసెంబర్02**

ఇల్లందు నియోజకవర్గ టేకులపల్లిమండలం లో రాష్ట్ర రెవిన్యూ,హౌసింగ్, సమాచారం పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనుకయ్య,జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఐటీడీఏ పీవో రాహుల్ తో కలసి విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా మొత్తం 8.26 కోట్ల అంచనా వ్యయం తో చేపట్టానున్న పలు బిటీ రోడ్ల పనులకు శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టారు.మొదటగా సింగ్య తండా నుండి గొల్లగూడెం వెళ్ళు 2.2 కిలోమీటర్ల రహదారి, ఎర్రాయి గూడెం గ్రామం నుండి చింతలకట్ట గ్రామం వరకు రహదారి, దాసు తండా నుండి ఎర్రబోడు వరకు 3.8 కి.మీ రహదారి పనులకు, బొడ్డుగూడెం పంచాయతీ రోడ్డు నుండి బంగారం పల్లి వయా బర్లగూడెం వరకు నాలుగు కిలోమీటర్లరహదారి, పెద్ద చర్లపల్లి గ్రామం వరకు గంగారం నుండి ఉలవచిలక గ్రామం వరకు నిర్మించనున్న ఎస్‌టిఎస్‌టిఎఫ్ నిధులు 8.26 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి పోగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ శంకుస్థాపన చేసిన రోడ్లను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. కాంట్రాక్టర్లు రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత పాటించాలన్నారు.రానున్న పది రోజుల్లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కార్యక్రమం చేపడతామన్నారు. అర్హులైన పేదవారి అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. దీనిలో భాగంగా మొదటి విడతగా స్థలం ఉండి ఇంటి నిర్మాణానికి ఆర్థిక స్తోమత లేని పేదవారికి ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల



రూపాయలు మంజూరు చేస్తామన్నారు.టేకులపల్లి మండలం గంగారం గ్రామంలో వున్న ప్రభుత్వ గిరిజన బాలుర వసతి గృహాన్నిమంత్రి ఆకస్మికంగా తనిఖీ. ఈ తనిఖీలో భాగంగా మంత్రి వసతి గృహంలో వంటశాలను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం కల్పిస్తున్నారా లేదా అని అడిగారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని హెడ్ మాస్టర్ ను ఆదేశించారు. వసతి గృహంలో పరిశుభ్రత పాటించాలన్నారు. విద్యార్థులకు బెడ్లు ఉన్నాయా, వారికి చదువుకోవడానికి అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం వివిధ సమస్యల పరిష్కారానికై ప్రజలు తెచ్చిన దరఖాస్తులను మంత్రి స్వీకరించి దరఖాస్తుల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా టేకులపల్లి తాసిల్దారు భవాని ని ఆదేశించారు.ఈ పర్యటనలో డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాలశ్రీనివాస్,కొత్తగూడెం ఆర్డీవో మధు, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి లెనినా, మిషన్ భగీరథ ఈ ఈ తిరుమలేష్,నళిని,జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు

## జూనియర్ అసిస్టెంట్ లకు పోస్టింగ్ ఆర్డర్ అందించిన డిఎం.హెచ్.ఓ డా. భాస్కర్ నాయక్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, డిసెంబర్ 02**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నందు పీజీ బీఎస్సి లో జూనియర్ అసిస్టెంట్ గా లు ఉద్యోగ అర్హత పొందిన ముగ్గురు జూనియర్ అసిస్టెంట్లైన సాయి మనోహర్, ఎ. నవ్య, జి.వెంకటేష్ లకు డైరెక్టర్ ఆఫ్ హెల్త్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.భాస్కర్ నాయక్ తన కార్యాలయంలో వారికి పోస్టింగ్ ఆర్డర్ ను అందించారు. ఈ కార్య్రమంలో సూపరింటెండెంట్ సుదర్శన్, డిప్యూటీ డిఎం.హెచ్.ఓ డా. సుకృత సీనియర్ అసిస్టెంట్ రత్నం రాజు, శ్యామల, సమ్రీన్ పాల్గొన్నారు.





## భవన నిర్మాణ కార్మికులకు సక్రమంగా సంక్షేమ పథకాలు అందించాలి.

### సిఐటియు కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, డిసెంబర్ 02**

స్థానిక సిఐటియు కార్యాలయం లో ఆదివారం జరిగిన మార్బుల్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ. గత అనేక సంవత్సరాలుగా పోరాటాల ద్వారా సాధించుకున్న భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులను కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు పక్కదారి పట్టిస్తున్నాయని ఆరోపించారు. కార్మిక సంక్షేమ నిధులను సక్రమంగా కార్మికులకు అందజేసే దాంట్లో లోపాలు జరుగుతున్నాయని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో అనేక మంది కార్మికులు వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ కార్డులు పొందలేకపోతున్నారని అన్నారు. లేబర్ ఆఫీసర్లకు గతంలో లాగా సరైన అధికారాలు లేకపోవడం వలన కేవలం పేరుకు నామమాత్రంగానే లేబర్ ఆఫీసర్లు ఉండటం వలన కార్మికులకు ఏ విధమైన ఉపయోగం లేకుండా పోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారికి కేటాయించినటువంటి నిధులను వారికి అందజేయాలని వాటిని వేరే మార్గాల ద్వారా వేరే వాటికి ఉపయోగించకుండా భవననిర్మాణ కార్మికులకి అందజేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేసినారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు పునరాలోచన చేసి ఈ విధానాల అవలంబించకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున భవన నిర్మాణ కార్మికులతో ఆందోళనలో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి కార్యదర్శి సురేష్ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## తప్పుడు వార్తలు రాసి సోషల్ మీడియాలో ప్రచారాలు చేస్తే సహించేది లేదు..

### ఆదివాసి సంఘాలు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, డిసెంబర్ 02**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం రెవెన్యూ అధికారులపై తప్పుడు ప్రచారాలు చేసిన మీడియా ప్రతినిధి ప్రవర్తన మార్చుకోవాలి.న్యాయపరంగా పనిచేసే అధికారులపై తప్పుడు ప్రచారం చేసిన మీడియా ప్రతినిధి పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.వ్యక్తిగత ప్రయోజనాల కోసం అధికారులపై బురదజల్లే ప్రయత్నం మానుకోవాలి. ఏదైనా వార్త రాసే ముందు ఆ అధికారుల వివరణ, నిజా నిజాలు తెలుసుకొని పూర్తి ఆధారాలతో రాసే ప్రయత్నం చేయాలి.ఏజెన్సీ ప్రాంతమైన పినపాక మండలం ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘన చేస్తూ తప్పుడు ప్రచారాలు చేయటం వలన మండల అభివృద్ధి కుంటుపడుతుంది. మన మండలానికి అధికారులు రావాలంటే సంకోచిస్తున్నారు. వచ్చిన అధికారులతో మండల అభివృద్ధికి అధికారులు మరియు మీడియా అందరూ కూడా ఏజెన్సీ చట్టాలను గౌరవిస్తూ చట్టపరమైన అభివృద్ధి పాటుపడాలని, లేనియెడల తప్పుడు ప్రచారాలు చేసే వారిపై అట్రాసిటీ కేసులు తప్పవని హెచ్చరించారు.న్యాయపరంగా పనిచేసే అధికారులకు ఆదివాసి సంఘాల సంపూర్ణ మద్దతు ఎల్లవేళలా ఉంటుంది.ఈ కార్యక్రమంలో జాతీయా ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం మండల అధ్యక్షులు కొమరం శ్రీను, ఆదివాసి సేన మండల అధ్యక్షులు సోలం వినయ్, తుడుం దెబ్బ జిల్లా నాయకులు కొమరం వెంకటేశ్వర్లు ,మండల ప్రధాన కార్యదర్శి కుర్సం సారయ్య, సంఘ సభ్యులు తోలం కృష్ణ, ఎల్లబోయిన జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఐటిసిపిఎస్ పిడి ప్రాంగణంలో భారీగా అక్రమ ఇసుక నిలువలు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, డిసెంబర్ 02**

భద్రాద్రి జిల్లా బూర్గంపాడు మండలం సారపాక ఐ టి సి. పి ఎస్ పి డి ప్రాజెక్టు గేట్ ఎదురుగా ఎస్బిఐ ప్రక్కనగల ఐటిసి వారి లారీ యార్డ్ లో గల ఖాళీ స్థలమునందు భారీగా ఇసుక నిల్వలు (15 నుండి 20 లారీల ఇసుక) గుర్తించిన రెవెన్యూ సిబ్బంది. వెంటనే స్థానిక తాసిల్దార్ ఆదేశాల మేరకు ముగ్గు పోసి ఇసుక మొత్తాన్ని సీజ్ చేసిన డి టి రామ్ నరేష్, ఆర్ఐ ముత్తయ్య మరియు రెవెన్యూ సిబ్బంది. ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ రామ్ నరేష్ మాట్లాడుతూ ఎవరైనా సరే ఎక్కడైనా ఇటువంటి ఇసుక నిల్వలు ఉంచినట్లయితే పూర్తి సమాచారం మాకు అందించాలని సమాచారం అందిన వెంటనే సంబంధిత మండల తాసిల్దార్ అధికారికి తెలియజేస్తూ వారి ఆదేశాల మేరకు అది అక్రమ నిల్వలు అని గుర్తిస్తే వెంటనే వాటిని తప్పక సీజ్ చేస్తామని, వారు ఎంతటి వారైనా చర్యలు తప్పవని హెచ్చరించారు, అసలు ఈ లారీ యార్డు స్థలము నందు ఇంతటి భారీ ఇసుక నిల్వలు ఎందుకు ఉంచారని, వీటిని ఎవరు ప్రోత్సహిస్తున్నారని ఈ ఇసుక ఎక్కడికి రవాణా అవుతుందని పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి తప్పక వివరాలు పై అధికారులకు మండల ప్రజలకు తెలియజేసి వారిపై చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.










# పేకాట స్థావరంపై జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, డిసెంబర్ 02

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని మొండికుంట గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న విశ్వాసనీయ సమాచారం మేరకు జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు మెరుపు దాడి చేసి నలుగురు పేకాట రాయుళ్లను 24 వేల నగదు, ఐదు సెల్ ఫోన్లు, 3 బైకుల ను ఒక ఆటో స్వాధీనం చేసుకున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# అభివృద్ధి మా లక్ష్యం

**కొప్పరపు రాజు రెడ్డి ప్రజా తీర్పు ప్రతినిధి**

అభివృద్ధి మా లక్ష్యంగా బెజ్జంకి మండలాన్ని తీర్చిదిద్దామని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్తనారాయణ అన్నారు.సోమవారం తెలంగాణ మోడల్ స్కూల్లో టుకె రాన్ ను ప్రారంభించినారు. 90 లక్షలు తో డ్రైనేజీ నిర్మాణ చేపట్టేందుకు ఈజీఎస్ నిధుల నుండి మంజూరు చేసామని పేర్కొన్నారు. కబ్జాకు గురైన కాలువను తీసి డ్రైనేజ్ నిర్మాణం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వరద రెడ్డి, ఇరిగేషన్ ఈ ఈ జగన్, ఎంపీడీవో కలివేరు ప్రవీణ్, తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణ, ఒక్కరవేణి పోచయ్య, చానకొండ శ్రావణ్, చెప్పాల శ్రీనివాస్ గౌడ్, మధుసూదన్ రెడ్డి,రా సూరి మల్లికార్జున్,బైర సంతోష్, జల్ల ప్రభాకర్, రావుల నర్సయ్య,గూడెం శ్రీకాంత్, చెన్నారెడ్డి, లింగాల శ్రీనివాస్ పాల్గొన్నారు




# పేదలకు సేవ అభాగ్యులకు హిర ఫౌండేషన్ లక్ష్యం

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ డిసెంబర్ 02 )**

పేదలకు సేవ చేయడం, అభాగ్యులను ఆదుకోవడమే లక్ష్యంగా హిర ఫౌండేషన్ పనిచేస్తుందని ఆ సంస్థ మేనేజింగ్ ట్రస్టీ ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్ తెలిపారు. సోమవారం కొత్తపల్లి హవేలీ మండలం చింతకుంట శాంతినగర్ లో హిర ఫౌండేషన్ వింటర్ ప్రాజెక్టు 2024 ద్వారా ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్ ఆధ్వర్యంలో హిందూ, ముస్లిం, క్రైస్తవ వర్గాలకు చెందిన దాదాపు 250 మందికి బ్లాంకెట్లను దృష్ట్యా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొహియుద్దీన్ మాట్లాడుతూ హిర ఫౌండేషన్ ద్వారా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రంజాన్ మాసంలో పేదలకు నిత్యావసర సరుకులతో పాటు, బట్టలు అందించడం, బక్రీద్ మాసాన్ని పురస్కరించుకొని మాంసం పంపిణీ కార్యక్రమం, శీతాకాలంలో పేదలకు బ్లాంకెట్ల పంపిణీ, గ్రామాల్లో అవసరం ఉన్న చోట మస్జిదుల నిర్మాణం, మిలదున్నబి మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా ఉచిత పుస్తకాల పంపిణీ, మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్రపై ఆధ్యాత్మిక సదస్సులను ఏర్పాటు చేసి ముస్లిం సమాజాన్ని చెడు మార్గంలో వెళ్లకుండా ప్రత్యేక ఆధ్యాత్మిక సదస్సులను ఏర్పాటు వంటి సేవా కార్యక్రమాలను ప్రతి ఏటా చేస్తున్నామని చెప్పారు. కుల మతాలకు అతీతంగా భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటి చెప్పడమే హిరా ఫౌండేషన్ లక్ష్యమని చెప్పారు. హిర ఫౌండేషన్ కరీంనగర్ కు దాతలు విరివిగా విరాళాలు అందించి, హిర ఫౌండేషన్ చేస్తున్న ఈ బృహత్తర కార్యక్రమంలో పాలుపంచుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో చింతకుంట తాజా మాజీ ఎంపిటిసి బానోతు తిరుపతి నాయక్, కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు బానోతు శ్రవణ్ నాయక్, హాఫీస్ రిజ్వాన్ ఫలాహి, డాక్టర్ అబ్దుల్ ఖుద్దూస్, అహ్మద్ జైది, హిర ఫౌండేషన్ ప్రతినిధులు మహమ్మద్ రఫీ, హాఫిజ్ అహ్మద్ హిఫ్జి, కలీం శరీఫ్, ముఖరం తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బ మల్లిఖార్జున స్వామి జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**ప్రజాతీర్పు ప్రతినిధి హుజూరాబాద్**



జమ్మికుంట పట్టణం ధర్మారం (జమ్మికుంట)లో ఈ రోజు జరిగిన దుబ్బ మల్లిఖార్జున స్వామి వారి జాతరలో హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి గారు ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.జాతరలో నిర్వహించిన మల్లన్న స్వామి కళ్యాణమోత్సవ కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా పాడి కౌశిక్ రెడ్డి గారు మాట్లాడుతూ, స్వామి వారి ఆశీస్సులతో హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.జాతర ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# హిందూస్థాన్ కోకాకోలా బెవరేజెస్ అత్యాధునిక గ్రీన్‌ఫీల్డ్ ఫ్యాక్టరీని ప్రారంభోత్సవము

## రాష్ట్ర ముఖ్యమంత్రి ఎం రేవంత్ రెడ్డి

**సిద్దిపేట జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి,,,,**




హిందూస్థాన్ కోకాకోలా బెవరేజెస్ (హెచ్‌సిసిబి) యొక్క అత్యాధునిక గ్రీన్‌ఫీల్డ్ ఫ్యాక్టరీని సిద్దిపేట జిల్లా బండ తిమ్మాపూర్‌లో సోమవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రారంభించారు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ ఐటీ , ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్, పరిశ్రమలు, వాణిజ్య మరియు శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, బీసీ సంక్షేమం మరియు రవాణా శాఖామాత్యులు పొన్నం ప్రభాకర్, మరియు అటవీ, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక శాఖ మాత్యులు కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి, మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, హెచ్‌సిసిబి సీఈఓ జువాన్ పాబ్లో రోడ్రిగ్జ్‌తో పాటు మరియు కంపెనీకి చెందిన ఇతర సీనియర్ నాయకులు సహా ముఖ్య ప్రముఖులు పాల్గొన్నారు. మొత్తం రూ. 2,091 కోట్ల (యుఎస్ 251 మిలియన్ డాలర్లు) పెట్టుబడి లో భాగమైన 49 ఎకరాల ఫ్యాక్టరీ. దీంతో తెలంగాణలో మొత్తం 3, 798 కోట్ల రూపాయలు ( యుఎస్ 455.5 మిలియన్ డాలర్లు) పెట్టుబడి పెట్టడంతో పాటుగా 1000 మందికి ఉపాధి అవకాశాలను హెచ్‌సిసిబి కల్పించింది. భారతదేశం లోని ప్రముఖ ఎఫ్ఎంసిజి కంపెనీలలో ఒకటైన హిందూస్థాన్ కోకాకోలా బెవరేజెస్ (హెచ్‌సిసిబి) కి ఇది ఒక మైలురాయిగా నిలుస్తుంది. ఈ ప్రారంభోత్సవానికి, 49 ఎకరాల్లో నిర్మించబడిన ఈ కర్మాగారం మొత్తం రూ. 2,091 కోట్ల (యుఎస్ 251 మిలియన్ డాలర్లు) పెట్టుబడిని కలిగి ఉంది, ఇందులో రూ. 1,409 కోట్లు (యుఎస్ 170 మిలియన్ డాలర్లు) ప్రస్తుత దేశం కోసం ఇప్పటికే ఉపయోగించబడింది. ఈ సదుపాయం 7 అధునాతన ఉత్పత్తి మార్గాలను నిర్వహిస్తుంది మరియు 410 మంది వ్యక్తులకు ప్రత్యక్ష మరియు పరోక్ష ఉపాధిని కల్పించడానికి సిద్ధంగా ఉంది. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో ఇప్పటికే ఉన్న కర్మాగారానికి అను బంధంగా తెలంగాణలో హెచ్‌సిసిబి కి ఇది రెండవ ఫ్యాక్టరీ. ఈ రెండూ కలిసి , రూ. 3,798 కోట్ల (యుఎస్ 455.5 మిలియన్ డాలర్లు ) సంయుక్త పెట్టుబడితో మరియు 1,000 మందికి పైగా వ్యక్తులకు ఉపాధితో తెలంగాణలో హెచ్‌సిసిబి యొక్క గణనీయమైన మరియు పెరుగుతున్న ఉనికిని నొక్కిచెబుతున్నాయి. హెచ్‌సిసిబి రాష్ట్రంలో దాదాపు 1,80,000 మంది రిటైలర్‌ల యొక్క బలమైన నెట్‌వర్క్‌ను కలిగి ఉంది, ఆర్థిక వృద్ధికి కీలకమైన డ్రైవర్‌గా దాని పాత్రను మరింత పటిష్టం చేస్తుంది. బండ తిమ్మాపూర్‌లోని కొత్త ఫ్యాక్టరీ అధునాతన సాంకేతికతలు మరియు పర్యావరణ స్పృహతో కూడిన పద్ధతులను ఏకీకృతం చేయడానికి ఆలోచనాత్మకంగా రూపొందించబడింది. కార్యాచరణ సామర్థ్యాన్ని పెంపొందించే ఆటోమేటెడ్ సిస్టమ్‌ల నుండి పునరుత్పాదక శక్తి కార్యక్రమాల వరకు, ఇది దాని పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడానికి ప్రాధాన్యత నిస్తుంది. పర్యావరణ అనుకూలమైన శీతలీకరణ వ్యవస్థలు, నీటి పునర్వినియోగ పద్ధతులు మరియు క్లీనర్ ఎనర్జీ సొల్యూషన్‌లతో సహా అదనపు చర్యలు, బాధ్యతాయుతంగా నిర్వహించడంలో హెచ్‌సిసిబి యొక్క అంకితభావాన్ని ప్రతిబింబిస్తాయి. ఈ కర్మాగారం వ్యాపార వృద్ధిని సంఘం పర్యావరణ శ్రేయస్సుతో సమలేఖనం చేయడానికి హెచ్‌సిసిబి యొక్క ప్రయత్నాలలో ఒక ముఖ్యమైన దశను సూచి స్తుంది, ఇది ప్రాంతం యొక్క పురోగతికి సానుకూలంగా దోహదపడుతుంది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, “బండ తిమ్మాపూర్‌లో హెచ్‌సిసిబి పెట్టుబడులు, ప్రపంచ పారిశ్రామిక పెట్టుబడులకు ఆకర్షణ శక్తిగా వెలుగొందుతున్న తెలంగాణ ఖ్యాతిని నొక్కి చెబుతుంది. వ్యాపార వృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడానికి మేము కట్టుబడి ఉన్నాము. సమగ్ర విధానం అనుసరిస్తున్న హెచ్‌సిసిబిని మేము అభినందిస్తున్నాము. ఇది ఉద్యోగాలను తెస్తుంది, కమ్యూనిటీలను ఉద్ధరిస్తుంది మరియు ఈ ప్రాంతం అభివృద్ధికి గణనీయంగా దోహదపడుతుంది” అని అన్నారు. మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ “బండ తిమ్మాపూర్‌లో హెచ్‌సిసిబి పెట్టుబడులు పారిశ్రామిక వృద్ధి మరియు పర్యావరణ పరిరక్షణ కలిసి ఎలా సాగుతాయి అనేదానికి ఒక ప్రధాన ఉదాహరణగా నిలుస్తాయి. ఈ అత్యాధునిక గ్రీన్‌ఫీల్డ్ ఫ్యాక్టరీ తెలంగాణ పారిశ్రామిక ప్రకృతి దృశ్యానికి ప్రధాన జోడింపుగా నిలుస్తుంది మరియు ఈ ప్రాంతం కోసం పర్యావరణ అనుకూల వృద్ధి మరియు సంపదకు తోడ్పడనుంది” అని అన్నారు. మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, “బండ తిమ్మాపూర్‌లోని హెచ్‌సిసిబి గ్రీన్‌ఫీల్డ్ సదుపాయం పారిశ్రామిక పురోగతి మరియు సమాజ అభివృద్ధికి మధ్య ఉన్న సమన్వయానికి ఉదాహరణగా నిలుస్తుంది. నైపుణ్యం కలిగిన ఉపాధిని సృష్టించడం మరియు యువత, మహిళలు మరియు గ్రామీణ వర్గాలకు సాధికారత కల్పించే కార్యక్రమాలతో ఏకీకృతం చేయడం ద్వారా, ఈ పెట్టుబడి పర్యావరణ అనుకూల మరియు సమ్మిళిత వృద్ధికి కేంద్రంగా తెలంగాణ స్థానాన్ని బలోపేతం చేస్తుంది” అని అన్నారు. మంత్రివర్యులు కొండా సురేఖ మాట్లాడుతూ “పర్యావరణ అనుకూల పారిశ్రామిక వృద్ధికి ఇది గొప్ప ఉదాహరణ. పునరుత్పాదక ఇంధనం మరియు నీటి పునర్వినియోగం వంటి పర్యావరణ అనుకూల సాంకేతికతలను ఏకీకృతం చేయడం ద్వారా, ఈ ఫ్యాక్టరీ తెలంగాణలో పర్యావరణ బాధ్యత కలిగిన తయారీకి ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది” అని అన్నారు. హిందుస్థాన్ కోకా-కోలా బెవరేజెస్ సీఈఓ జువాన్ పాబ్లో రోడ్రిగ్జ్ పెట్టుబడుల గురించి మాట్లాడుతూ, “హెచ్‌సిసిబి వృద్ధి ప్రయాణంలో ఇది ఒక ముఖ్యమైన అడుగు మరియు తెలంగాణ పట్ల మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది. ఈ అత్యాధునిక ఫ్యాక్టరీ అధునాతన తయారీ, పర్యావరణ అనుకూల సాంకేతికతను మిళితం చేసింది. దీనిని మన పరిశ్రమలో ఒక బెంచ్‌మార్క్‌గా నిలువుతుంది. ఈ ప్రభుత్వం ప్రత్యేకించి ముఖ్యమంత్రి మరియు పరిశ్రమల శాఖ మంత్రి ప్రత్యేకంగా చొరవ తీసుకుని ట్యాపింగ్ పాయింట్ కనెక్షన్, మిషన్ భగీరథ ద్వారా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపరితల నీటి పైప్‌లైన్‌ను పూర్తి చేయటం మరియు మా ఫ్యాక్టరీ కార్యకలాపాలకు విద్యుత్ లభ్యత కోసం త్వరిత అనుమతిని అందించడం చేశారు. అనేక సవాళ్లు ఎదురైనప్పటికీ, ఈ నూతన గ్రీన్ ఫీల్డ్ ఫ్యాక్టరీ లో మా ఉత్పత్తిని ప్రారంభించటానికి అవి తోడ్పడ్డాయి” అని అన్నారు. తెలంగాణలో అనేక రకాల సామాజిక అభివృద్ధి కార్యక్రమాల ద్వారా పరివర్తనాత్మక మార్పును హెచ్‌సిసిబి కొనసాగిస్తుంది, ఈ ప్రాంతానికి శాశ్వతమైన, దీర్ఘకాలిక ప్రయోజనాలను సృష్టిస్తుంది. సంస్థ యొక్క కార్యక్రమాలు 1,73,000 మంది లబ్ధిదారులపై ప్రభావం చూపాయి, వీటిలో యువతకు సేల్స్ మరియు మార్కెటింగ్ నైపుణ్యాలలో శిక్షణ ఇవ్వడం , డిజిటల్ మరియు ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాల ద్వారా మహిళలకు సాధికారత కల్పించటం వంటివి ఉన్నాయి. హెచ్‌సిసిబి పలు పాఠశాలల్లో వాటర్ ఏటిఎం లు మరియు స్మార్ట్‌బోర్డ్‌లను ఏర్పాటు చేయడంతో స్వచ్ఛమైన నీరు మరియు విద్యకు అవకాశాలను మెరుగుపరిచింది. అదనంగా, పర్యావరణ అనుకూల వ్యవసాయం, పారిశుద్ధ్యం మరియు ఆరోగ్యంలో సంస్థ యొక్క ప్రయత్నాలు వేలాది స్థానిక కుటుంబాలకు గణనీయంగా ప్రయోజనం చేకూర్చాయి. హెచ్‌సిసిబి వ్యూహాత్మక భాగస్వామ్యాలను సైతం ఏర్పాటు చేసింది. వీటిలో, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) భాగస్వామ్యం తో క్యాంపస్ టు కార్పొరేట్ ప్రోగ్రామ్ కింద 10,000 మంది కళాశాల విద్యార్థులకు ఉద్యోగ సన్నద్ధతలో శిక్షణ ఇవ్వనుంది. వీరిలో , గ్రామీణ ప్రాంతాల నుంచి 70% కు పైగా ఉండనున్నారు. అలాగే తెలంగాణ ప్రభుత్వంతో ఎమ్ఒయు కుదుర్చుకుని నీటి నిర్వహణ, వ్యర్థాల నిర్వహణ మరియు నైపుణ్యాన్ని పెంపొందించడంలో దీర్ఘకాలిక కార్యక్రమాలు సైతం హెచ్‌సిసిబి నిర్వహిస్తుంది. ఈ సమగ్ర ప్రయత్నాల ద్వారా, తెలంగాణ అంతటా ఉన్న కమ్యూనిటీలకు శాశ్వత సానుకూల ప్రభావాన్ని నిర్ధారిస్తూ, ఈ ప్రాంతం యొక్క స్థిరమైన వృద్ధికి హెచ్‌సిసిబి దోహదపడుతోంది.

# పెండింగ్ బిల్లులు, డీఏలు వెంటనే మంజూరు చేయాలి

## ఎస్టియుటీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మాడ్గుల పర్వత్ రెడ్డి

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ డిసెంబర్ 2)**

ఉపాధ్యాయులకు సంబంధించి దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న బిల్లులను సత్వరం మంజూరు చేసి వారి ఖాతాలకు జమ చేయాలని ఎస్టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మాడ్గుల పర్వత రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మంకమ్మతోటలోని టీఎన్జీవో భవన్లో జరిగిన ఎస్టీయూ జిల్లా వార్షిక కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిపిఎఫ్ , టిఎస్జిఎల్ఐ ,మెడికల్ రియంబర్స్మెంట్, సప్లిమెంటరీ బిల్లులు , మెడికల్ బిల్లులకు సంబంధించి లక్షలాది రూపాయలు ఈ కుబేర్ లో నిలిచిపోయాయని వాటిని సత్వరం మంజూరు చేయాలని కోరారు. ఉపాధ్యాయుల సొమ్ము ఉపాధ్యాయుల అవసరాలకు అందుబాటులో లేకుండా పోతుందని వాపోయారు. మిగిలిపోయిన నాలుగు డీఏ లను వెంటనే మంజూరు చేయాలని, మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా స్థానికత కోల్పోయిన ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన బిల్లులు ప్రతినెలా చెల్లించాలని. మధ్యాహ్న భోజన పథకం అమలుకు పాఠశాలల్లో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. ఉపాధ్యాయుల, ఉద్యోగుల మెరుగైన వైద్య చికిత్సకు ప్రణాళికలను రూపొందించి అమలుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పిఆర్ శ్రీనివాస్, కట్టా రవీంద్రాచారి, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి డాక్టర్ ఆట సదయ్య, రాష్ట్ర బాధ్యులు పిన్నింటి తిరుపతిరావు, శనిగెరపు రవి, సాన కిషన్, కందుకూరి దయానంద్, దాసరి శ్రీధర్, వెలిచాల వెంకటస్వామి, కొట్టే లక్ష్మణరావు సీనియర్ నాయకులు మహాదేవుని నారాయణస్వామి జిల్లా ఆర్థిక కార్యదర్శి గుండ శ్రీనివాస్, జిల్లా నాయకులు యెనగంటి బాలాజీ, కోట శ్యామ్ కుమార్, నాం పవన్, సమ్మయ్య, తాటిపాముల శ్రీనివాస్, సంజీవ చారి, గోలి సతీష్, కిషన్ రావు, రాజేందర్ రెడ్డి, మాధవ స్వామి, నాగరాజ్, సమ్మయ్య, లక్ష్మణాచారి, దాసరి సుభాష్, కందుకూరి శ్రీనివాస్, రాజు, శ్రీనివాస్ రెడ్డి, చొప్పదండి రామకృష్ణ , సంజీవ్‌లతోపాటు మండలాల బాధ్యులు పాల్గొన్నారు.






# ఎన్నికల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన సదస్సు

## ఎండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాక్ పోలింగ్

**ఎండపల్లి, డిసెంబర్02( ప్రజా తీర్పు ప్రతినిధి)**

ధర్మపురి నియోజకవర్గ ఎండపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎన్నికల నిర్వహణ గురించి పాఠశాల అధ్యాపక బృందం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులుగా బరిలో నిలవడమే కాకుండా, ఎన్నికల అధికారులు(పి వో, ఎపివో, ఒపివో )లుగా విధులు నిర్వహించారు. ఈ మాక్ పోలింగ్ ద్వారా ఎన్నికల్లో పోటీ చేసిన విద్యార్థులు ( అభ్యర్థులు ) నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవడమే కాకుండా, ఎన్నికల అధికారులుగా విధులు నిర్వహించిన విద్యార్థులు భారత ఎన్నికల విధానం పట్ల అవగాహన పొందారు. ఈ విధానం పట్ల భారతదేశంలో ఎన్నికల పట్ల విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించడం చాలా సంతోషంగా ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొమ్మ కంటి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ధళిత బంధుకు బ్రేకులు వేసిన సి.ఎం రేవంత్ రెడ్డి

## ధళిత ద్రోహిగా ముద్ర పడకముందే స్కీమ్ ను అమలు చేయండీ

## ఏం తప్పు చేశారని దళితులపై కేసులు పెడుతున్నారు

## హుజురాబాద్ ఏసిపి చిట్టా నా చేతిలో ఉంది జాగ్రత్త

## హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వెల్లడి

**తిరునగరి ఆంజనేయ స్వామి ప్రజాతీర్పు ప్రతినిధి హుజూరాబాద్**




కెసిఆర్ ప్రవేశపెట్టిన దళిత బందును దళితులకు చేరకుండా ఆపిన దద్దమ్మ రేవంత్ రెడ్డి కాదా అని హుజురాబాద్ ఎమ్మెల్యే అన్నారు. సోమవారం హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దళితుల అభ్యున్నతి కోసం పాయిలెట్ ప్రాజెక్టుగా దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి హుజురాబాద్ లోని సుమారు 18500 కుటుంబాలను ఆదుకున్నారని అన్నారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన దళిత బంధుతో హుజురాబాద్లోని ఎన్నో దళిత కుటుంబాలు ఆర్థికంగా ఎదిగాయని అన్నారు. దళిత బంధు పథకం కింద ఒక్కొక్కరు ఒక్కో బిజినెస్ మొదలుపెట్టి 50 వేల నుంచి 2 లక్షల వరకు నెలకు సంపాదిస్తున్నారని అన్నారు. రెండో విడత దళిత బంధు డబ్బులు వారి అకౌంట్లో ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం అకౌంట్లను ఫ్రీజ్ చేసి దళితులను మోసం చేస్తుందని చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రి బట్టి విక్రమార్క దళిత బంధు రెండో విడత ఎందుకు ఆపుతున్నారు చెప్పాలని ఆయన ప్రశ్నించారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దళిత బంధు మొదలుపెట్టిన తర్వాత సంవత్సర కాలంలో 2,00,000 లక్షల మందికి 17వేల కోట్లు దళిత బంధు పథకానికి కేటాయించారని, 10 సంవత్సరాల వ్యవధిలో తెలంగాణలోని ప్రతి 17 లక్షల దళిత కుటుంబాలకి 10 లక్షలు రూపాయల ఆర్థిక సాయం చేయాలని మహోన్నత నిర్ణయం తీసుకున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో కెసిఆర్ కంటే రెండు లక్షలు ఎక్కువగా ఇస్తామని చెప్పి దళితులను దగా చేసిందన్నారు. రేవంత్ రెడ్డి వెంటనే దళితులకు ఇచ్చిన మాట ప్రకారం 12 లక్షలు రాష్ట్రంలో అన్ని కుటుంబాలకు అందించాలని, ఆయన డిమాండ్ చేశారు. దళితులంతా దళిత బంధు రెండో విడత విడుదల చేయాలని కలెక్టర్ ను కూడా వేడుకున్నారని అన్నారు. దళిత బంధు రెండో విడత వెంటనే విడుదల చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్కు మోకాళ్ళ మీద నిలబడి వినతి పత్రాన్ని కూడా అందించారని, ఇప్పటికీ ఎనిమిది సార్లు దళిత బంద్ కోసం మంత్రిని దళితులు కలిశారని గుర్తు చేశారు. ఇప్పటికీ దళితులు కొంతమంది మంత్రులను కలిసి వినతి పత్రం ఇచ్చినప్పటికీ వాళ్ళ తీరు కేసీఆర్ ప్రవేశపెట్టిన దళిత బందును ఎందుకు ఇవ్వాలి అనే విధంగా ఉందన్నారు. నియోజకవర్గంలోని కొంతమంది దద్దమ్మలు రెండో విడత ఆపింది నేనేనని దళితులను తన మీదికి పంపారని, అయినప్పటికీ దళితులంతా తనకే అండగా ఉండాలని ఉన్నారని అన్నారు. దళితులంతా డిసెంబర్ 9న తనని కలిసి తమ కోసం పోరాడాలని చెప్పిన వెంటనే ఒక్క నిమిషం కూడా ఆలోచించకుండా వారి వెంట నడిచాను అని అన్నారు. దళిత బంధు కోసం పోరాడిన మహిళలను కూడా చూడకుండా కేసులు పెట్టడం హేయనియమన్నారు. దళిత మహిళపై కేసులు పెట్టడాన్నీ తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. దళితులు చేసిన తప్పేమిటని వారిపై కేసులు ఎలా పెడతారని ఆయన ప్రభుత్వంపై విడిచిపడ్డారు. తనమీద ఎన్నైనా కేసులు పెట్టుకోండి అంతేతప్ప దళిత పేదల మీద కేసులు పెడితే చూస్తూ ఊరుకోనని హెచ్చరించారు. దళిత బంధు కోసం దళితులు ఆందోళన చేస్తుంటే హుజురాబాద్ పోలీసులు వారిపట్ల వ్యవహరించిన తీరు అసహ్యంగా ఉందన్నారు. దళితులను పిలిచి ఏసిపి బేధింపులకు పాల్పడితే, మేమెంటో మీకు చూపిస్తామని హెచ్చరించారు. హుజురాబాద్ ఏసిపి హుస్నాబాద్ లో జమ్మికుంటలో సీఐగా విధులు నిర్వహించినప్పుడు ఏమేమి చేశారో, దాంతోపాటు హుజరాబాద్ లో ఏమేమి చేస్తున్నారో చిట్టా మొత్తం ఉందని అధికారం శాశ్వతం కాదని, భవిష్యత్తులో దీనికి మూల్యం చెల్లించుకుంటారని అన్నారు. సురేష్,రాజేష్, నరేష్, రాకేష్ ల మీద కేసులు నమోదు చేశారని అన్నారు. దళిత బంధుపై నిలదీసిన రాజేష్ పై కేసు పెట్టడమే కాకుండా విపరీతంగా పుట్టారని అన్నారు. అధికారం శాశ్వతం కాదని ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించాలని మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మిత్తితో సహా చెల్లిస్తామని హెచ్చరించారు. అధికారులు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పని చేస్తున్నట్టు ఉందన్నారు. దళితులను అన్యాయంగా పోలీసులు పిలిస్తే తనకు ఒక ఫోన్ కాల్ చేయాలని, బీఆర్ఎస్ పార్టీ దళితులందరికీ అండగా ఉంటుందన్నారు. దళిత బందుపై వివక్ష చూపిస్తున్న ప్రభుత్వంపై దళితులంతా ఎందుకు మౌనంగా ఉంటున్నారని ఆయన ప్రశ్నించారు. దళిత సంఘాలన్నీ ఏకమవాల్సిన అవసరం ఉందని, దళిత బంధు కోసం ముక్తకంఠంతో పోరాడాలని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్,హుజురాబాద్ నియోజకవర్గ దళిత నాయకులూ దళిత బంధు సాధన సమితి నాయకులు పాల్గొన్నారు..

## టెట్ అభ్యర్థులకు ఉచిత కోచింగ్

### పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ డిసెంబర్ 2 )**

విఎన్ఆర్ క్లాసెస్ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న టెట్ అభ్యర్థులకు ఉచిత శిక్షణ తరగతులను టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో అల్ఫోర్స్ విద్యా సంస్థ ఆధ్వర్యంలో ఐఐటి నీటిలో శిక్షణ ఇచ్చిన మాదిరిగానే టెట్ అభ్యర్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన క్యాంప్ ఆఫీస్ లో టెట్ శిక్షణకు సంబంధించిన పోస్టర్లను సోమవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే పలు నియోజకవర్గాల జరిగిన పర్యటనలో భాగంగా నిరుద్యోగులకు అందుబాటులో ఉచితంగా ఆల్ ఫోర్స్ ఈ క్లాస్ యాప్ ను అందజేయగా అందులో ఇప్పటికే 50000 మంది అభ్యర్థులు రిజిస్టర్ చేసుకున్నట్లు ఆయన తెలిపారు. అందులో 56 కాంపిటీటివ్ ఎగ్జామ్స్ సంబంధించి స్టడీ మెటీరియల్ ఉంచినట్లు ఆయన వివరించారు. అలాగే కరీంనగర్ కు చెందిన యువత కోసం టెట్ అభ్యర్థులకు ఉపయోగపడేలా వీఎన్నార్ క్లాసెస్ పేరుతో తరగతులు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా తరగతులు జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో ఉంటాయన్నారు. ఇందుకోసం అభ్యర్థులు డిసెంబర్ 3, 4 తేదీలలో ఆన్లైన్లో రిజిస్టర్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులను ఎంపిక చేసి తరగతులు నిర్వహిస్తామని ఆయన వివరించారు. హైదరాబాదు నుంచి సీనియర్ ఫ్యాకల్టీ తో తరగతులు నిర్వహిస్తామని చెప్పారు. ఇందుదుకు సహకరించిన కిడ్స్ ట్యుటోరియల్ నిర్వాహకులు సత్యం టీచర్స్ అకాడమీ నిర్వాహకుడు చందు లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ తరగతులు ఉదయం 9 గంటల నుంచి ఐదు గంటల వరకు ఉంటాయని పేర్కొన్నారు. అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ నరేందర్ రెడ్డి కోరారు. వివరాలకు 9908421285 8985557444 సంప్రదించవచ్చు.



## నా మీద కోపం ఉంటే జైల్లో పెట్టండి

# పేదవాడి జోలికి వస్తే ఊరుకోను





### కొంతమంది జోకర్లు అభివృద్ధిని అడ్డుకుంటున్నారు

### క్రీడాకారులు అంటే నాకు ప్రాణం క్రీడలు అంటే నాకు గుండెకాయ

### నేను క్రికెట్ ఆడే రోజులు మళ్లీ గుర్తుకొస్తున్నాయి

### హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**తిరునగరి ఆంజనేయ స్వామి ప్రజాతీర్పు ప్రతినిధి హుజూరాబాద్**

తనమీద కోపం కాంగ్రెస్ ప్రభుత్వానికి కోపం ఉంటే జైల్లో పెట్టిన పర్వాలేదని, పేదవాడి జోలికి వస్తే ఊరుకోనని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడికోసం రెడ్డి హెచ్చరించారు. ఆదివారం హుజురాబాద్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో జరిగిన రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు బహుమతి ప్రధాన ఉత్సవం సందర్భంగా ఆయన ముఖ్య అతిథి హాజరై మాట్లాడారు. హుజురాబాద్ క్రీడాకారుల కోసం ఎంతో ఆలోచించి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ని ఒప్పించి పదికోట్లు తీసుకువచ్చానని అన్నారు. ఏప్రిల్ 28 2023లో స్పోర్ట్స్ గ్రౌండ్ కు 10 కోట్ల రూపాయలకు టెండర్ కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మినీ స్టేడియం కోసం అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రౌండ్ ఏర్పాటును అడ్డుకుందని, అభివృద్ధిని అడ్డుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏం వస్తుందో అర్థం కావడం లేదన్నారు. క్రీడాకారులు అంటే తనకు ప్రాణం అని క్రీడలు తన గుండెకాయ అని అన్నారు. తాను ఒక క్రీడాకారుని అయినందుకు హుజురాబాద్ లో కూడా ఎంతో మంది క్రీడాకారులు ఎదగాలని ఉద్దేశంతో మినీ స్టేడియాన్ని ఏర్పాటు చేసేందుకు సకల ప్రయత్నాలు చేసినప్పటికీ కాంగ్రెస్ అడ్డుకుంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏదైనా కోపం ఉంటే కోపం ఉంటే తనమీద తీర్చుకోవాలి తప్ప క్రీడాకారుల మీద కాదన్నారు. కొంతమంది జోకర్లు 10 కోట్ల రూపాయలను తాను తీసుకువస్తే 10 లక్షలు ఇచ్చామని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. గ్రౌండ్ కు కేటాయించింది 10 లక్షలు కాదని 10 కోట్లను గుర్తించాలన్నారు. మినీ స్టేడియంకు అన్ని విధాల టెండర్ అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం పని ఎందుకు ఆపుతుందో చెప్పాలన్నారు. కొంతమంది జోకర్లు వాకింగ్ ట్రాక్ కోసం పది లక్షల కేటాయించామని చంకలు గుద్దుకుంటున్నారని బీఆర్ఎస్ హయాంలో వాకింగ్ ట్రాక్ కోసం రెండు కోట్ల కేటాయించామన్నారు. హుజరాబాద్లో అద్భుతమైన గ్రౌండ్ ఏర్పాటు చేయాలని తాను కన్న కలలన్నీ కాంగ్రెస్ పార్టీ నీళ్లుచల్లింది అన్నారు. ప్రతి కీర క్రీడాకారునికి అన్న అంటే నేనున్నానని ఎప్పటికీ స్పందిస్తానని హామీ ఇచ్చారు. హుజురాబాద్లో కూడా హైడ్రా పేరుతో ప్రతాపవాడ, కిందివాడకు సంబంధించి పరిశీలన జరిగినట్లు తెలుస్తుందని, హైడ్రా పేరుతో ఏదైనా పేదవాడి ఇంటిని కూలగొట్టాలని ప్రయత్నిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఎవరైనా అధికారులు అత్యుత్సాహంతో పేదవాళ్ల ఇళ్ల జోలికి వస్తే రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేననే విషయం మర్చిపోవద్దని అన్నారు. హైడ్రా పేరుతో అధికారులు మితిమీరితే తర్వాత వారి డెడ్రా అవుతుందని హెచ్చరించారు. హైడ్రా పేరుతో పేదవాడి ఇంటికి వచ్చి బెదిరిస్తే ఒక్క ఫోన్ కాల్ చేస్తే ఏ రాత్రి అయినా సరే వచ్చి మీతోనే అక్కడే పడుకుంటానని హామీ ఇచ్చారు. తన చిన్ననాటి నుంచి ఇదే మట్టి మైదానంలో ఆటలు ఆడుతున్నాం తప్ప టర్ఫ్ గ్రౌండ్లో ఆడేది ఎప్పుడు అని ఆయన ప్రశ్నించారు. హుజురాబాద్లోని ప్రతి క్రీడాకారుడు మినీ స్టేడియం కోసం ప్రభుత్వాన్ని ఇక్కడి ప్రజాప్రతినిధులను నిలదీయాలని అన్నారు. కార్యక్రమంలో కరీంనగర్ మాజీ మేయర్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్, హాకీ కోచులతోపాటు పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.



## అనుమతులు సున్నా గుట్టలు గుల్ల

### ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి భామండ్లపల్లి యుగంధర్

**( ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ డిసెంబర్ 2 )**

వరంగల్ జగిత్యాల జాతీయ రహదారి నిర్మాణం చేస్తున్న దిలీప్ బిల్డ్ అండ్ కంపెనీ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోని మట్టిని తరలించకుండా ఆపాలని అఖిలభారత యువజన సమైక్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర సహాయ కార్యదర్శి భామండ్లపల్లి యుగంధర్ ప్రజావాణిలో జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ దిలీప్ బిల్డ్ అండ్ కంపెనీ కాంట్రాక్టర్ యదేచ్ఛగా గత ఏడాది నుండి గట్టుదుద్దనపల్లి పోలంపల్లి గ్రామ శివారు నుండి గుట్టలను గుల్ల చేస్తూ బండరాళ్లను ధ్వంసం చేసి అక్రమంగా మట్టిని జాతీయ రహదారి నిర్మాణ పనులకై వాడుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు పొందకుండానే జాతీయ రహదారి పేరిట ఇష్టారాజ్యాంగా మట్టిని అక్రమంగా తరలించుతున్న రెవెన్యూ, మైనింగ్ యంత్రాంగం అటువైపున కనీసం కన్నెత్తి చూడకపోవటంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు...? అందిన కాడికి మనదే అన్నట్టుగా గుట్టలను కళ్ళ ముందే పిండి చేస్తున్నారన్నారని ఆరోపించారు. రాష్ట్రంలో భూగర్భ వనరుల శాఖ కొండలు, గుట్టలను పలు సంస్థలకు లీజుకు ఇస్తుంటుంది ఆయా సంస్థల నుంచి సీనరేజీ వసూలు చేస్తుంది కానీ ఇక్కడ ఎటువంటిది జరిగినట్టు లేదన్నారు. కాంట్రాక్టర్ అక్రమంగా గుట్టలను ధ్వంసం చేస్తూ తవ్వేస్తున్నారని గట్టుదుద్దెనపల్లి- పోలంపల్లి శివారు గుట్టలలో అడ్డు అదుపులేకుండా గుట్టలను ధ్వంసం చేస్తూ అక్రమంగా వందలాది టిప్పర్లతో మట్టిని తరలిస్తున్న పట్టించుకునే నాధుడే లేదన్నారు. నిత్యం రాత్రింబవళ్లు బండరాళ్లను మట్టిని అక్రమంగా టిప్పర్ల ద్వారా తరలించడం ద్వారా దుమ్ము ధూళితో అటువైపునున్న రైతుల పంట పొలాలకు సైతం సరైన దిగుబడి రాలేదన్నారు. ఇకనైనా జిల్లా యంత్రాంగంతో పాటు రెవెన్యూ, మైనింగ్ యంత్రాంగం సదర్ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొవాలని కోరుతున్నట్టు తెలిపారు. లేని పక్షంలో రెండు గ్రామాల ప్రజలను కలుపుకొని ప్రకృతి సహజ వనరులైన గుట్టలను ధ్వంసం చేయకుండా మట్టిని తరలించకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు.కార్యక్రమంలో లోకేష్ చందర్ పాల్గొన్నారు



## మైనాంపల్లి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకుల మీడియా సమావేశం

### మల్కాజిగిరి నియోజకవర్గం అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయండి ఎమ్మెల్యేకు సవాల్.

**మల్కాజిగిరి ప్రజా తీర్పు ప్రతినిధి :-.**

మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఆనంద్ బాగ్ క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ కార్పొరేటర్ సీనియర్ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా కార్పొరేటర్లు సీనియర్ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలుపొంది సంవత్సర కాలమైన మర్రి రాజశేఖర్ రెడ్డి ఒక నయాపైసా అభివృద్ధి చేయలేదని కేవలం వినతి పత్రాలకే పరిమితమయ్యారని తను చేసిన పని ఏమిటో శ్వేత పత్రం విడుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేయడం జరిగింది మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తెచ్చిన నిధులతోనే కొబ్బరికాయలు కొడుతూ తానే చేస్తున్నానని చెప్పుకుంటూ సోషల్ మీడియాలో ప్రచారం చేసుకుంటున్నారని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు మైనంపల్లి హనుమంతరావు మౌలాలి కమాన్ ఆర్ యు బి పనులు తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తెచ్చిన నిధుల తోటే కాకుండా ఇప్పుడు సంవత్సరంలో సుమారు 21 కోట్లు అభివృద్ధి పనులకు తాను సాంక్షన్ చేయించడం జరిగింది వారు తెలిపారు . ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్ జితేంద్రనాథ్ సీనియర్ నాయకులు బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ జి ఎన్ వి సతీష్ కుమార్,బీకే శ్రీనివాస్, పిట్టల శ్రీనివాస్, లక్ష్మీకాంత్ రెడ్డి, ఎస్ ఆర్ ప్రసాద్, బాబు, సత్యనారాయణ, రాందాస్ సంతోష్ ముదిరాజ్, నరేందర్ గౌడ్, సయ్యద్ మబ్బు,ఫరీద్, అధ్యక్షులు సంపత్ గౌడ్ వైనాల ప్రవీణ్, వినోద్ యాదవ్, ఇందిరా ప్రియదర్శిని ఆశ చెన్నారెడ్డి, చంద్రకాంత్ ఇస్త్రారి, కన్న, సిరిగిరి రాజు, బాలరాజు యాదవ్ ఆగమయ్య, వెంకటేశ్వరరావు, ఫారుక్, మంద భాస్కర్, చందు, తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి

**మల్కాజిగిరి ప్రజా తీర్పు ప్రతినిధి :-**

గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మిర్జాలగూడలో ఆర్టీసీ పైపుల నిర్మాణం జరుగుతుంది దానికోసం అవుట్లెట్ వెంట్ అలాగే మల్లికార్జున నగర్ లో అంతర్గత రోడ్ల నిర్మాణం తో పాటు ఈస్ట్ ఆనంద్ బాగ్ నుండి జట్స్ చౌరస్తా మీదుగా రెండు బాక్స్ డ్రైన్ లు నిర్మించాలని, తద్వారా వర్షాకాలంలో ముంపు ప్రాంతాలలో వరదనీరు ఇళ్లల్లోకి చేరకుండా నేరుగా బాక్స్ డ్రైన్ ద్వారా నీరు బయటికి వెళ్తుందని, అలాగే గల్ఫ్ లింక్ కాలనీ మరియు స్వర్ణా%శ్రీ%ధకాలనీ డ్రైనేజీ సమస్యతో పాటు గౌతమ్ నగర్ డివిజన్లోని పలు సమస్యలను పరిష్కరించాలని జోనల్ కమిషనర్ ని కోరిన ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సునీత యాదవ్ బి. ఆర్. ఎస్ నాయకులు మేకల రాము యాదవ్ మరియు మల్లికార్జున నగర్ కాలనీవాసులు జైగిరి లక్ష్మీనరసింహస్వామి కాలనీవాసులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# చాంపియన్స్ సింధు, సేన్





## పురుషుల సింగిల్స్‌లో మెరిసిన లక్ష్య

## మహిళల డబుల్స్‌లో త్రిసా-గాయత్రి ద్వయం అదుర్స్

## సయ్యద్ మోడీ ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ టోర్నీ

## రెండేండ్ల తర్వాత టైటిల్ గెలిచిన తెలుగమ్మాయి

తెలుగమ్మాయి, డబుల్ ఒలింపిక్ మెడలిస్ట్ పీవీ సింధు రెండేండ్ల బీడబ్ల్యూఎఫ్ టైటిల్ నిరీక్షణకు ఎట్టకేలకు తెరదించింది. స్వదేశంలో జరిగిన సయ్యద్ మోడీ ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ టోర్నీ మహిళల సింగిల్స్‌లో ఆమె టైటిల్ గెలిచింది. లక్నో వేదికగా ముగిసిన ఈ టోర్నీ మహిళల సింగిల్స్ ఫైనల్‌లో సింధు.. 21-14, 21-16తో వు లు యు (చైనా)పై గెలిచింది. తద్వారా ఆమె ఈ టోర్నీని మూడుసార్లు నెగ్గినెట్టైంది. 2017, 2022లోనూ ఆమె ఈ టోర్నీలో విజేతగా గెలిచింది. గతంలో సైనా నెహ్వాల్ మాత్రమే ఈ టోర్నీలో మూడు సార్లు విజేతగా నిలవగా తాజాగా సింధు ఆమె రికార్డును సమం చేసింది. సింధూతో పాటు పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్, మహిళల డబుల్స్‌లో త్రిసా జాలీ-గాయత్రి గోపీచంద్ ద్వయం టైటిల్స్‌ను సొంతం చేసుకుంది. పురుషుల సింగిల్స్ ఫైనల్‌లో లక్ష్యసేన్.. 21-6, 21-7తో జియా హెంగ్ జేసన్ (సింగపూర్)పై అలవోక విజయం సాధించాడు. మహిళల డబుల్స్‌లో త్రిసా-గాయత్రి జోడీ.. 21-18, 21-11తో బావో లి జింగ్-లీ కియూన్ (చైనా)ను చిత్తు చేసి తొలిసారి సూపర్ 300 టైటిల్‌ను కైవసం చేసుకుంది. గత రెండేండ్లుగా బీడబ్ల్యూఎఫ్ టైటిల్ వేటలో ఉన్న సింధు.. ఈ టోర్నీ ఆసాంతం అదరగొట్టింది. ఇరా శర్మ, ఉన్నతి హుడా వంటి యువ భారత షట్లర్లు ఆమెకు కఠిన పోటీనిచ్చినా వారిని అధిగమిస్తూ ఫైనల్ చేరింది. తుది పోరులో ఆమె.. తొలి గేమ్ బ్రేక్ సమయానికి 11-9తో ఆధిక్యంలో నిలిచింది. ఆ తర్వాత ఆమె జోరు పెంచి గేమ్ ను సొంతం చేసుకుంది. కానీ రెండో గేమ్‌లో చైనా అమ్మా యి పుంజుకునేందుకు యత్నించింది. ఒకదశలో వు.. 11-10తో ఆధిక్యంలో ఉన్నా సింధు గేర్ మార్చింది. వు చేసిన తప్పిదాలను పసిగట్టిన ఆమె.. తనదైన స్మాష్‌లు, ఫోర్‌హ్యాండ్ షాట్లతో విరుచుకుపడి మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. గత కొంతకాలంగా పలు టోర్నీలలో సెమీ స్‌కు చేరిన సింధు.. కీలక మ్యాచ్‌లలో విఫలమైనా ఈ టోర్నీలో మాత్రం ఆ తప్పులను పునరావృతం కాకుం డా చూసు కుంది. ఇక పురుషుల సింగిల్స్ ఫైనల్స్‌లో లక్ష్యసేన్ దుమ్మురేపాడు. సేన్ దూకుడుకు ప్రత్యర్థి నుంచి కనీస ప్రతిఘటన కూడా ఎదురుకాలేదు. మ్యాచ్ ఆద్యం తం అతడిదే ఆధిపత్యం. రెండు గేమ్స్‌లోనూ ప్రత్యర్థి 5 పాయింట్లు కూడా చేరకుండానే సేన్ విజయం దాదాపు ఖరారైంది. పురుషుల, మహిళల సింగిల్స్, మహిళల డబుల్స్‌లో అదరగొట్టిన భారత్‌కు మిక్స్‌డ్ డబుల్స్‌తో పాటు పురుషుల డబుల్స్‌లో నిరాశ ఎదురైంది. మిక్స్‌డ్ డబుల్స్‌లో తనీషా క్రాస్టో-ధ్రువ్ కపిల్ జంట.. 21-18, 14-21, 8-21తో డెచాపొల్-సుపిస్సర (థాయ్‌లాండ్) చేతిలో పరాభవం పాలై రన్నరప్‌తో సరి పెట్టుకున్నారు. పురుషుల డబుల్స్‌లో పృథ్వీ కృష్ణమూర్తి-సాయి ప్రతీక్ ద్వయం.. 14-21, 21-19, 17-21 తో హువాంగ్ డి - లియు యాంగ్ (చైనా) చేతిలో ఓడింది.

## ఆస్ట్రేలియాకు గౌతమ్ గంభీర్.. అడిలైడ్‌లో టీమిండియాతో కలువనున్న హెడ్ కోచ్



భారత జట్టు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఆస్ట్రేలియాకు బయలుదేరారు. మంగళవారం అడిలైడ్‌లో టీమిండియాతో కలువనున్నారు. వ్యక్తిగత కారణాలతో ఇటీవల గంభీర్ స్వదేశానికి వచ్చిన విషయం తెలిసిందే. పెర్త్‌లో కంగారూ జట్టుతో జరిగిన తొలిటెస్ట్ మ్యాచ్ అనంతరం గంభీర్ స్వదేశానికి వచ్చాడు. కాన్‌బెర్రా వేదికగా జరిగిన ఆస్ట్రేలియా ప్రైమ్ మినిస్టర్స్ ఎలెవన్‌తో జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్‌కు అందుబాటులో లేడు. అయితే, రెండోటెస్ట్‌కు ముందు జట్టుతో చేరనున్నాడు. డిసెంబర్ 6 నుంచి అడిలైడ్ వేదికగా భారత్-ఆస్ట్రేలియా మధ్య రెండో టెస్టు జరగనుంది. ఇది పింక్ బాల్ టెస్ట్ కావడం విశేషం. గంభీర్ గైర్హాజరీలో సహాయక సిబ్బంది అభిషేక్ నాయర్, రియాన్ టెన్ డోస్చాట్, మోర్నే మోర్కెల్ కలిసి జట్టుకు శిక్షణ ఇచ్చారు. కెప్టెన్ రోహిత్ శర్మతో సహా పలువురు సీనియర్ ఆటగాళ్లు పాల్గొన్నారు. ప్రైమ్ మినిస్టర్స్ లెవెన్ జట్టుపై టీమిండియా ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది. పెర్త్‌లో జరిగిన తొలి టెస్టుకు రోహిత్ అందుబాటులో లేడు. తాజాగా జట్టులో చేరాడు. ఇటీవల కొడుకు పుట్టడంతో రోహిత్ పెర్త్ టెస్ట్‌కు దూరంగా ఉన్నాడు.

## ఐటీఎఫ్ జూనియర్ చాంప్ రిషిత గర్ల్స్ సింగిల్స్ టైటిల్ కైవసం



అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించే వరల్డ్ టెన్నిస్ టూర్ జూనియర్-జే100 బాలికల సింగిల్స్ టైటిల్‌ను తెలంగాణ అమ్మాయి బసిరెడ్డి రిషిత రెడ్డి కైవసం చేసుకుంది. ఢిల్లీలో గత నెల 25-30 తేదీలలో జరిగిన ఈ టోర్నీలో భాగంగా ముగిసిన గర్ల్స్ సింగిల్స్ ఫైనల్స్‌లో రిషిత.. 4-6, 6-4, 6-3తో నెల్లి ఇవానోవా (రష్యా)ను చిత్తుచేసింది. ఈ టోర్నీ తొలి రౌండ్ నుంచి ఎదురైన ప్రత్యర్థినల్లా ఓడిస్తూ ఫైనల్ చేరిన రిషిత.. తుదిపోరులో తొలి సెట్‌ను కోల్పోయినప్పటికీ తర్వాత పుంజుకుని రష్యా అమ్మాయిని ఓడించింది. ఐటీఎఫ్ జూనియర్ ర్యాంకింగ్స్‌లో భాగంగా తెలంగాణలో అగ్రస్థానంలో ఉన్న రిషిత.. భారత్‌లో 3వ ర్యాంకును కలిగిఉంది.

## భారత్‌కు పాక్ జట్టు వెళ్లాలి.. ఓడించి రావాలి..







వచ్చే ఏడాది పాకిస్థాన్ వేదికగా ఫిబ్రవరిలో ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ జరగాల్సి ఉన్నది. ఈ వెంట్‌కు టీమిండియాను పంపేది లేదని భారత్ స్పష్టం చేసింది. టోర్నీని హైబ్రిడ్ మోడ్‌లో నిర్వహించాలని సూచించింది. ఈ ప్రతిపాదనకు మొదట ససేమిరా అన్నా.. ప్రస్తుతం ఏకాభిప్రాయం కుదిరినట్లు సమాచారం. అయితే, పీసీబీ పలు డిమాండ్లను ఐసీసీ ఎదుట ఉంచింది. ఇందులో ఒకటి భవిష్యత్‌లో భారత్‌లో జరిగే ఐసీసీ ఈవెంట్స్ తాము సైతం హైబ్రిడ్ మోడల్‌లోనే నిర్వహించాలని డిమాండ్ చేసినట్లు తెలుస్తున్నది. అయితే, పీసీబీ ప్రతిపాదనపై అక్తర్ స్పందించాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ వివాదంలో భారత్, ఐసీసీ వైఖరిని తప్పుపట్టాడు. అయితే, భారత్‌కు వెళ్లకూడదన్న ప్రతిపాదనతో ఏకీభవించలేదు. ఓ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహిస్తున్నందున ఆదాయంలో ఎక్కువ వాటా ఇవ్వాలన్న పీసీబీ స్టాండ్‌తో ఏకీభవించాడు మాజీ ఫాస్ట్‌బౌలర్. హోస్టింగ్ హక్కులు, ఆదాయం కోసం డబ్బులు చెల్లిస్తున్నందున తాము పరిస్థితిని అర్థం చేసుకున్నామని.. ఇందులో పాక్ వైఖరి సహేతుకమేనని పేర్కొన్నాడు.



## ఒకే ఫ్రేమ్‌లో రెండు సింహాలు.. ముఫాసా కొత్త పోస్టర్ ఆవిష్కరించిన నమ్రత

మోస్ట్ ఎవైటెడ్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ 'ముఫాసా: ది లయన్ కింగ్' డిసెంబర్ 20, 2024న ఇండియాలో ఇంగ్లీష్, హిందీ, తమిళం, తెలుగు భాషలలో విడుదల కానుంది. బారీ జెంకిన్స్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం 2019లో లైవ్-యాక్షన్ ది లయన్ కింగ్ బ్లాక్ బస్టర్ విజయాన్ని కొనసాగిస్తూ ప్రేక్షకులని అలరించబోతోంది. 'ముఫాసా'కి సూపర్ స్టార్ మహేష్ బాబు వాయిస్ ఇస్తున్నారు. మహేష్ బాబు వాయిస్ ఓవర్ లో రిలీజైన ట్రైలర్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ రోజు అభిమానులకు స్పెషల్ ట్రీట్ ఇస్తూ సూపర్ స్టార్ మహేష్ బాబు అద్భుతమైన పోస్టర్‌ను నమ్రతా శిరోద్కర్ ఘట్టమనేని గ్రాండ్ మీడియా ఈవెంట్ లో లాంచ్ చేశారు. టాకా పాత్రకు వాయిస్ హీరో సత్యదేవ్, టిమోన్ పాత్ర వాయిస్ ఇచ్చిన అలీ ఈ వేడుకలో పాల్గొన్నారు. పుంబా పాత్రకు బ్రహ్మానందం, కిరోస్ పాత్రకు అయ్యప్ప పి శర్మ వాయిస్ అందించారు. ప్రెస్ మీట్ లో నమ్రతా శిరోద్కర్ ఘట్టమనేని మాట్లాడుతూ.. డిస్నీ టీంకి థాంక్ యూ. చాలా శ్రద్ధతో ఈ ప్రాజెక్ట్ ని చేశారు. ఇలాంటి ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ ని డబ్ చేయడం ఒక ఛాలెంజ్, డిస్నీ టీం చాలా ఎఫెర్ట్ పెట్టి అద్భుతంగా తెలుగు ఆడియన్స్ ముందుకు తీసుకొస్తున్నారు. ఇది ఫ్యామిలీ ఫిల్మ్. ఎమోషనల్ రైడ్. మహేష్ బాబు గారు చాలా ఎంజాయ్ చేస్తూ డబ్బింగ్ చెప్పారు. సినిమా అద్భుతంగా వచ్చింది. తప్పకుండా అందరికీ నచ్చుతుందనే నమ్మకం వుంది'అన్నారు.

## పాటకు భాషేంటి? ట్యూన్ చాలు.. సరిహద్దులు దాటిన తెలుగు పాటలు..

పాటకు భాషేంటి? ట్యూన్ వినగానే క్లిక్ అయ్యేటట్టు.. కిక్ ఇచ్చేటట్టు.. కిసిక్ అనేలా ఉండాలేగానీ, సరిహద్దులు దాటి చెలరేగిపోదా అని అంటారా? యస్.. ఈ మధ్య కాలంలో అదర్ లాంగ్వేజ్ సాంగ్స్ తో పోలిస్తే.. మన పాటలు కేక పుట్టిస్తున్నాయి...

%గీత గోవిందం సినిమాలో ఇంకేం ఇంకేం ఇంకేం కావాలే అనే పాట మన దగ్గరే కాదు.. మ్యూజిక్ లవర్స్ ఉన్న ప్రతి చోటా క్లిక్ అయింది. ఇంత మెలోడీని ఎలా చేశారని ప్రతి ఒక్కరూ మెచ్చుకున్నవారే. ఈ పాట తర్వాత సరిహద్దులు దాటి పాపులర్ అయిన పాట ఎత్తర జండ. కీరవాణి మ్యూజిక్, తారక్, రామ్‌చరణ్, ఆలియా, జక్కన్న కలిసి వేసిన స్టెప్పులు... ప్యాన్ ఇండియా రిలీజ్... అన్నీ కలగలిసి ఈ పాటను హిట్ చేశాయి. ట్రిపుల్ ఆర్‌లో ఎత్తర జండని మించి చార్ట్ బస్టర్ అయింది. ఊ అంటావా మావా... పుష్ప సినిమాకి ప్రీ రిలీజ్ టమ్‌లో విపరీతమైన క్రేజ్ తెచ్చింది ఈ సాంగ్. సమంత చేసిన ఫస్ట్ స్పెషల్ సాంగ్ కావడం, అప్పటి ఆమె పర్సనల్ సిట్యువేషన్, ఐకాన్‌స్టార్‌కున్న క్రేజ్, సుకుమార్ స్పెషల్ సాంగులమీదున్న బజ్... అన్నీ ఊ అంటావా పాటను చార్ట్ బస్టర్ చేసేశాయి. అన్నిటినీ మించి దేవిశ్రీ ప్రసాద్ ట్యూన్‌కి వంద మార్కులు పడ్డాయి.





## ఇంకో రెండు వారాలు.. తప్పదంటున్న రకుల్.! గ్లామర్ డోస్ మాత్రం వేరే లెవల్..

నేనింకా కోలుకోలేదు అని క్లారిటీగా చెప్పేశారు రకుల్ ప్రీత్‌సింగ్. ఇంకో రెండు వారాలు పూర్తయ్యాకే మామూలు మనిషినయ్యే అవకాశం ఉందన్నారు. అప్పుడెప్పుడో నడుం పట్టేసిందన్న రకుల్.. ఇంకా ఆ పెయిన్‌తోనే ఇబ్బంది పడుతున్నారా? ఇంకేమైనా కాంప్లికేషన్స్ వచ్చాయా.? అక్టోబర్ 5.. నేను నా జీవితంలో ఏమాత్రం ఊహించని రోజు. గుర్తుపెట్టుకోవడానికి కూడా ఇష్టపడటం లేదు అని అంటున్నారు రకుల్ ప్రీత్ సింగ్. నేనింకా కోలుకోలేదు అని క్లారిటీగా చెప్పేశారు రకుల్ ప్రీత్‌సింగ్. ఇంకో రెండు వారాలు పూర్తయ్యాకే మామూలు మనిషినయ్యే అవకాశం ఉందన్నారు. అప్పుడెప్పుడో నడుం పట్టేసిందన్న రకుల్.. ఇంకా ఆ పెయిన్‌తోనే ఇబ్బంది పడుతున్నారా? ఇంకేమైనా కాంప్లికేషన్స్ వచ్చాయా.? అక్టోబర్ 5.. నేను నా జీవితంలో ఏమాత్రం ఊహించని రోజు. గుర్తుపెట్టుకోవడానికి కూడా ఇష్టపడటం లేదు అని అంటున్నారు రకుల్ ప్రీత్ సింగ్. ఆ రోజు ఉదయం దాదాపు 80 కిలోల వెయిట్ ఎత్తారట రకుల్. అప్పుడే వెన్ను నొప్పి మొదలైనా పట్టించుకోకుండా వర్కవుట్స్ కంటిన్యూ చేసి షూటింగ్‌కి వెళ్లారు. ఆ సాయంత్రం ఇంటికి వచ్చే సరికి విపరీతమైన వెన్ను నొప్పి.. అదే తగ్గుతుందిలే అని అశ్రద్ధ చేశారు.



## 'మగధీర ముందు.. మళ్లీ ఇప్పుడు..' ఇంట్రెస్టింగ్ విషయం చెప్పిన అల్లు అరవింద్

నిర్మాత అల్లు అరవింద్ గారు మాట్లాడుతూ "అందరికి నమస్కారం. నేను ఒక వారం రోజుల క్రితం సినిమా చూడటం జరిగింది. చూసి ఇంటికి వెళ్ళిన తర్వాత నా భార్య ఎందుకు మొహం ఇంత వెలిగిపోతుంది అని అడిగారు. మగధీర ముందు మీ మొహం ఎంత వెలిగిపోవడం చూశాను. మళ్లీ ఇప్పుడు చూస్తున్నాను అని ఆమె అన్నారు. అల్లు అర్జున్ భార్య స్నేహ, సుకుమార్ భార్య భబితకు అవార్డులు అన్నీ ఇచ్చేయాలి. ఎందుకంటే 5 సంవత్సరాల పాటు ఇంతగా సపోర్ట్ చేసినందుకు. అలాగే ఈ సినిమాలో నేను తెలుగు సినీ పరిశ్రమకు పరిచయం చేసిన హీరోయిన్ రష్మిక గురించి మాట్లాడాలి. ఎంత బాగా నటించింది అంటే పుష్ప 1 సినిమాలో ఆమె నటన ఈ సినిమాతో పోలిస్తే చాలా తక్కువ అని చెప్పుకోవాలి. ఈ సినిమాలో అంత బాగా చేసింది. ఇక శ్రీలీల ఉండేది తక్కువ సమయమైనా చాలా బాగా ఇంపాక్ట్ చూపిస్తుంది.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020